APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | బుధవారం | 04 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 149 | పేజీలు : 12 | వెల : 5/-



## ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు

2లో



## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

2లో



## గవర్నర్ కోటాకు లైన్ క్లియర్!

- ఎమ్మెల్సీల ఎంపికకు తొలగిన అడ్డంకులు
- స్పష్టత ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం

2లో



## ఫైర్ అలర్ట్

- అగ్నిప్రమాదాల నేపథ్యంలో జాగ్రత్తలపై అవగాహన
- సచివాలయంలో ఫైర్ అధికారులు మాక్‌డ్రిల్

2లో



## వరంగల్ జూలో తెల్లపులి మృతి

- వృద్ధాప్యం కారణమని తెలిపిన అధికారులు
- మెయింటనెన్స్ కొరవడిందని ఆరోపణలు

2లో



## మరోమారు ఝులక్ ఇచ్చిన పసిడి ధరలు

- తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు
- 10 గ్రాముల ధర 1.56 లక్షలు
- కిలో వెండి రూ.2.74 లక్షలు

2లో

# చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి

**దేశ గోప్యతను అడ్డుకోలేరని సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు**

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే

మిగతా 2వ పేజీలో...

# రేవంత్‌ను యువత ఛీదరిస్తున్నారు

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని, చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో,



వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం

మిగతా 2వ పేజీలో...

# మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2వ పేజీలో...

# రైతు నేస్తంలో మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు మంత్రి అభినందనలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం,

మిగతా 2వ పేజీలో...



## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో



## మేడారం జాతర సక్సెస్

- ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం
- ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర
- మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క

2లో

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

# తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

- 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానం
- దేశ వ్యాప్తంగా మొత్తం 1,075 మంది మృతి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడిం చింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజా గా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది. మూడో స్థానంలో 118 మరణాలతో

మిగతా 2వ పేజీలో...

# రెండోరోజూ అదే తీరు!

- అమెరికాతో ట్రేడ్ డీల్‌పై చర్చకు పట్టు
- ఉభయసభల్లో నెలకొన్న గందరగోళం
- లోక్‌సభలో విపక్షాల ఆందోళనతో సభ వాయిదా



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ప్రతిపక్షాల నిరసనల మధ్య మంగళవారం లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తూ వెల్‌లోకి దూసుకువెళ్లడంతో గందరగోళం నెలకొంది. కొత్తగా ప్రకటించిన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ వాయిదా తీర్మానం సమర్పించారు. దీనిపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకుని వచ్చారు. అయితే స్పీకర్ ఓం బిర్లా పదేపదే వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ జరగాల్సి ఉందన్నారు. చర్చల ద్వారానే సమ్యలకు పరిష్కారం దక్కుతుందని అన్నారు. నినాదాలు, ఆందోళన సరికాదని అన్నారు. అయినా విపక్షం వెనక్కి తగ్గకపోవడంతో సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. ఇక వాయిదా తీర్మనంలో కెసి వేణుగోపాల్ పలు అంశాలు ప్రస్తావించారు. నివేదించిన ఒప్పందంలో గణనీయమైన ఆర్థిక, వ్యవసాయ,

మిగతా 2వ పేజీలో...

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

- మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు

2లో

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

**తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికకు నో అబ్జెక్షన్: సుప్రీం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గతేడాది ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తి-వేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జతచేస్తూ ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదావేసింది.

## హనుమకొండ జూపార్కులో తెల్ల పులి మృతి

**వరంగల్ - నీలగిరివార్త :**



హన్మకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూ పార్కులో తెల్లపులి (15) మృతి చెందింది. వృద్ధాప్య సమస్యలతో పాటు గుండెపోటు రావడంతో ప్రాణాలు విడిచినట్లు అటవీ శాఖాధికారి మయూరి వెల్లడించారు. సాధారణంగా పులుల ఆయుష్షు 14 ఏళ్లు కాగా, ఇది అంతకంటే ఎక్కువ కాలం జీవించిందని పేర్కొన్నారు. రెండు నెలలుగా వైద్యులు చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహించి, ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.

## మేడారం జాతర విజయవంతం

**మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు

**వరంగల్ -నీలగిరివార్త**

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు ఇచ్చారు. బుధవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని స్పీకర్ నోటీసులలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు కూడా స్పీకర్ నోటీసులు ఇచ్చారు. రేపు విచారణకు హాజరు కావాలని తెలిపారు.

## సచివాలయంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహణ

**హైదరాబాద్- నీలగిరివార్త :** డా. బి.ఆర్. అంబెడ్కర్ తెలంగాణా సచివాలయంలో ఉదయం ఫైర్ మాక్ డ్రిల్ల్ ను నిర్వహించారు. ప్రమాద వశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే చేపట్టాల్సిన చర్యలు, అగ్ని మాపక పరికరాలను ఏవిధంగా ఉపయోగించాలి తదితర అంశాలపై మంగళవారం ఉదయం చేసిన మోక్ డ్రిల్ లో వివరించారు. సచివాలయం సీఎస్ఓ దేవీ దాస్, అసిస్టెంట్ కమాండెంట్స్ అప్పాజీ, పవన్ కుమార్, ఏ.డి.ఎఫ్.ఓ జీ.వి. ప్రసాద్, ఎస్.ఎఫ్.ఓ జాన్యా లతోపాటు సచివాలయానికి చెందిన దాదాపు 100 టీ,జి.ఎస్.పి.ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ : కిషన్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్- నీలగిరివార్త**

గత ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు కట్టిస్తా మని అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లిలో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేద లందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

**సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పేర్కొన్నారు. సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్దంగా పనిచేయాలని అన్నారు.

# ట్రంప్ ఒత్తిడికి ప్రధాని తలొగ్గారు

**అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమే-జ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది



ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతిన వచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు.

## చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి

మొదటిపేజీ తరువాయి..

భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తు-షార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా



అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## రైతు నేస్తంలో మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి..

దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమ-యానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

## రేవంత్‌ను యువత ఛీదరిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేత-ులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ





అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

## రెండోరోజూ అదే తీరు!

మొదటిపేజీ తరువాయి..

వ్యూహాత్మక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అధికారిక పకటన చేయలేదు అలాగే పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోలేదని అన్నారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో నిబంధనలు, షరతులు దేశ ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, అదేవిధంగా ప్రభుత్వం అన్ని వివరాలను పార్లమెంట్ మరియు దేశ ప్రజల ముందు ఉంచడం అత్యవసరం అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ అంశం ఆవశ్యకత, ప్రజాప్రాముఖ్యత దృష్ట్యా, ఈ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా తక్షణ చర్చకు అర్హత ఉందని పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే స్వయంగా సోషల్‌మీడియా ద్వారా సోమవారం ప్రకటించారు. ఈ అంశంపై మంగళవారం పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యులు ఇటీవల య-ూరోపియన్ యూనియన్‌తో, తాజాగా అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలపై చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాజ్యసభలో ఈ ఒప్పందాలపై జైరాం రమేష్ చర్చకు లేవనెత్తరు. ఈ విషయంపై రాజ్యసభ స్పీకర్ సి.పి రాధాకృష్ణన్ స్పందించి.. తరువాత చర్చిస్తామని చెప్పి..సభను మధ్యాహ్నం 12 వరకువాయిదా వేశారు. లోకసభలోనూ ఇదే తీరు నెలకొనడంతో.. దిగువ సభ కూడా మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఇకపోతే మాజీ ఆర్మీ జనరల్‌కి చెం దిన ఒక పుస్తకం నుడి కొన్ని అంశాలను రాహుల్ గాంధీ లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## మన సహనమే విజయానికి బాట

మొదటిపేజీ తరువాయి..

భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది



నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు.

## తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

మొదటిపేజీ తరువాయి..

పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది.అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు. కానీ ఇలాంటి నిర్ణయాల వల్లే వారి పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి



తెస్తోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే.. ఈ టైఫాయిడ్ వల్ల పేగులకు రంధ్రాలు పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం,అవ-యవాలు చెడిపోయే ప్రమాదం ఉందని చెబుతు న్నారు. సరైన సమయంలో సరైన మెడిసిన్ వాడకపోవడం, సాధారణ యాంటీబయాటిక్స్ పని చేయకపోవడం టైఫాయిడ్ రోగులకు మరో పెద్ద సవాలుగా మారిందని డాక్టర్లు తెలిపారు. నిపుణుల సూచించిన వివరాల ప్రకారం.. నీటిని కాచి చల్లార్చి తాగడం.. వేడి వేడి ఆహారాన్ని తినడం, జ్వరం వచ్చిన తర్వాత డాక్టర్‌ను సంప్రదించి సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల మరణాలను అరికట్టవచ్చని చెబుతున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ పారిశుద్ధ్య చర్యలను పూర్తిగా చేపట్టాలని సూచిస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist), Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
04.02.2026

# వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంట

- పదవి కోసం కాదు సేవకునిగా వస్తున్న
బిఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి విజయ్ (బుజ్జి)

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 3 :**



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని 7 వ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటనన్ని 7 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కాన్సిలర్ అభ్యర్థి విజయ్ (బుజ్జి) అన్నారు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవకునిగా పని చేసేందుకు 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీచేస్తున్నాని , వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించలని ఆయన కోరారు. 7వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా వారికి అండగా ఉంటానన్నారు . శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక చేస్తానని డ్రైనేజీ వ్యవస్థ,సీసీ కెమెరాలు, పచ్చదనం పరిశుభ్రత, సిసి రోడ్లు, తదితర పనులు చేస్తానన్నారు మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి కి, ప్రతి కుటుంబానికి , అన్నగా,తమ్మునిగా అండగా ఉంటానని స్పష్టం చేశారు.

# వెండి మకర తోరణం బహుకరణ

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

సూర్యాపేట జిల్లా అర్వపల్లి లోని ప్రసిద్ధ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నరసింహ స్వామికి కేజిమ్ బావు ( కిలోమ్ బావు) వెండి మకర తోరణంను మంగళవారం ప్రత్యేక పూజలు జరిపి స్వయంగా బహుకరించిన నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం తేరటిపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్.



# షబ్బీర్ ఆలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినరసూల్

- వినోద్ బాబాయ్ వెంకట్రావుకు మద్దతు తెలిపిన రసూల్.....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచిన వినోదాభాయి వెంకటరావులకు ఇండిపెండెంట్ అభ్యర్థి అయినటువంటి రసూల్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో చేరారు. 35 వ వార్డు అభివృద్ధి నా ధ్యేయం అని వెంకట్రావుకు వంగతం లో రాజకీయఅనుభవం ఉన్నందున 35 వ వార్డు కామారెడ్డి లోనే అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని నాకు నమ్మకం ఉంది. వినోద భాయ్ వెంకట్రావుకుపూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రసూల్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వెంకట్రావు రాజ్ పాటిల్ మరియు 35వ వార్డు సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులకు

- బి ఫామ్ అందజేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేడు తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి రెండు మున్సిపాలిటీలు నర్సంపేట వర్ధన్నపేట కౌన్సిలర్ అభ్యర్థులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కి రెండు మున్సిపాలిటీలో నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు బి పాములు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.



# ఇకనైనా మేల్కొనండి

- ఉద్యమకారులను ఆదుకోండి

- మంత్రి పొంగులేటికి ఉద్యమ సంఘాల ఐక్య వేదిక వినతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 3:**

తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచిపెట్టి స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పెట్టుకొని.., పనిచేసిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం మంగళవారం సమర్పించారు. ముందుగా ఇచ్చిన సమాచారం మేరకే సుమారు వంద మంది తెలంగాణ ఉద్యమకారులు చేతిలో ప్లేకార్డులు పట్టుకుని, నెత్తిన గాంధీ టోపీలు పెట్టుకుని.., జై తెలంగాణ నినాదాలతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డుకు చేరుకున్నారు. ఉద్యమకారులను నివారించేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ ముందుగా సమాచారం ఇచ్చాకే మంత్రిని కలిసేందుకు వచ్చామని ఉద్యమకారులు బదులు చెప్పారు. అక్కడికి చేరుకున్న మంత్రి పొంగులేటిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పక ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. తొలి, మలి దశ ఉద్యమంలో ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే.. పదేళ్లపాటు అధికారంలో ఉన్న ఉద్యమ పార్టీ ఉద్యమకారుల ఆశయాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఉద్యమకారులను కూరలో కరివేపాకులాగా తీసిపడేసాడని ఆరోపించారు. కెసిఆర్ చెప్పుడు మాటలు విని ఉద్యమకారులను దూరం పెట్టాడని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ కూడా నడవవద్దని మంత్రి పొంగులేటికి బత్తుల విన్నవించారు. రెండేళ్ల క్రితం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాటను నిలబెట్టుకోవాలని సోమయ్య కోరారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులు ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. దీనికి మంత్రి పొంగులేటి స్పందించి అతి త్వరలోనే ఉద్యమకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపించి, సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం



ఉద్యమకారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి కోరారు. అందుకు ప్రతిగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఉద్యమకారులు, నిరుద్యోగులు, మేధావులు, అమరవీరుల కుటుంబాలు ముకుమ్మడిగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని బత్తుల సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ, కుక్క సత్యం, తునికిపాటి చారి, అంగిడి బిక్షం, భువనగిరి నరసింహారావు, రామాంజనేయులు, వడిత్యా రాజేష్ నాయక్, బొలికొండ పాపయ్య, జంపాని అంజయ్య, కుర్రి ముత్తయ్య, కాలింగ్ గురవయ్య, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, ఉల్లోజు వెంకన్న, మీగడ రామారావు, ఉల్లంగి పద్మ, గుమ్మ సీతమ్మ, కలకోట అరుణ, మేర నాగయ్య, కెక్కర్ల శ్రీనివాస్ రావు, కాకర్లమూడి సునీత, గార్ల శేకర్, గోవిందు, మడికంటి నాగభూషణం, తెగుళ్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే కళాశాలలో జాతీయ అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్ కు సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేష్ కు సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి మొట్ట మొదటి ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్ ఎందరో గ్రామీణ పేద విద్యార్థులకు కోచ్ గా వ్యవహరించి వారు జాతీయ స్థాయిలో మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఒలంపిక్స్ మరియు పారాలింపిక్స్ లో పథకాలు సాధించేలా ఎంతో కృషి చేసినందుకు ప్రతిష్టాత్మక ద్రోణాచార్య అవార్డును పొందడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆర్కే కళాశాలకు విచ్చేసి విద్యార్థులనుచదువుతోపాటు ఆటలలో నైపుణ్యం ప్రదర్శించాలని తెలియజేశారు. ఆటల ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు మానసిక ఉల్లాసం అంతేకాకుండా వాటి ద్వారా లభించే సర్టిఫికెట్ల ద్వారా భవిష్యత్తులో ఉద్యోగాలకు సైతం ఎంతో పనికి వస్తుందని అందుకని ప్రతి విద్యార్థి తనకు నచ్చిన ఆటల్లో ముందుండాలని అవసరమున్న వారికి తగు సూచనలు చేయడానికి వారు ముందుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్కే సీఈవో, కామారెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంత విద్యార్థులకు మంచి చదువుతోపాటు ఆటల్లో నైపుణ్యం ఉండేలా ఎంతో కృషి చేస్తున్నామని, నాగపురి రమేష్ ఎంతో స్ఫూర్తిదాయకమని వారు ఆర్కే కళాశాలకు విచ్చేసి విద్యార్థులను ప్రోత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో వారిని సన్మానించి మేమేంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కి చెందిన సాయి శ్రేష్ఠ ,11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో,8 సంవత్సరాల విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్ లో




గోల్డ్ మెడల్ సాధించినందుకు సన్మానించి, అభినందించారు .ఈ కార్యక్రమంలో సీ ఈ వో డా.జైపాల్ రెడ్డి,ద్రోణాచార్య అవార్డీ నాగపురి రమేష్, నిజామాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజ గౌడ్, అతలిటిక్స్ కోచ్ శివ,సాయి కృష్ణ, ప్రిన్సిపల్స్ నవీన్,గోవర్ధన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు అయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు నాయకులు బీ ఫాంలు పంపిణీ చేశారు. ఉదయం నుంచి రెబల్ అభ్యర్థులు ఆందోళన చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులు రంగంలోకి దిగారు. టికెట్ రాని వారితో ప్రత్యేకంగా సమావేశమై బుజ్జగించారు. భవిష్యత్తులో ఇతర పదవుల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రెబల్ అభ్యర్థి వెంట కౌన్సిలర్ అభ్యర్థిని పంపించి దగ్గరుండి నామినేషన్ ఉపసంహరించుకునేలా చేయడంలో నాయకులు సఫలమయ్యారు. అయినా అక్కడక్కడ కొంతమంది అభ్య ర్థులు రెబల్ గా పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులకు సంబంధించి అభ్యర్థుల వివరాలను కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. పోటీలో నిలిచింది వీరే 1వ వార్డు గడ్డమీది మహేష్, 2వ వార్డు ధరావత్ మోతీలాల్, 3వ వార్డు మసూద్ అలీ, 4వ వార్డు షేక్ జావిద్, 5వ వార్డు తహసీన్ ఉన్నిసా, 6వ వార్డు నిట్టు గంగాధర్, 7వ వార్డు నర్సోల్ల శిరీష, 8వ వార్డు గంప ప్రసాద్, 9వ వార్డు ఉరుదొండ వనిత, 10వ వార్డు నీలం కళావతి, 11వ వార్డు బండారి లావణ్య, 12వ వార్డు ధర్పల్లి రజిత, 13వ వార్డు కొత్తపల్లి లలిత, 14వ వార్డు రాంశెట్టి హర్షిత, 15వ వార్డు సూరోజు వనిత, 16వ వార్డు చాట గ్రీక్షిత, 17వ వార్డు ఆకుల కృష్ణ, 18వ వార్డు పుట్నాల శ్రీనివాస్, 19వ వార్డు గుడుగుల సవిత, 20వ వార్డు కళ్లెం సావిత్రి, 21వ వార్డు తాటి లావణ్య, 22వ వార్డు ఆఫీసు సుల్తానా, 23వ వార్డు సుల్తానా బేగం, 24వ వార్డు మహమ్మద్ అబ్దుల్, 25వ వార్డు నుంచి పద్మ, 26వ వార్డు నుంచి పోదర్ల రాజు, 27వ వార్డు ముదాం



ప్రముఖ, 28వ వార్డు మహమ్మద్ జమీరుద్దీన్, 29వ వార్డు మహమ్మద్ అంజాద్, 30వ వార్డు సహిం ఫాతిమా, 31వ వార్డు పాక జ్ఞానేశ్వరి, 32వ వార్డు గ్యార అఖిల, 33 ముప్పారపు ఆనంద్, 34 మమత, 35వ వార్డు నిట్టు వినోద, 36 పంపరి శ్రీనివాస్, 37 నిట్టు కృష్ణ మోహన్ రావు, 38వ వార్డు రంగ మాధవి, 39 జూలూరి సుధాకర్, 40 కైరిక సుభాషిని, 41 కాళ్ల రాజమణి, 42 కుబ్ర ఫాతిమా, 43 సోమన్న గారి రాజు, 44వ వార్డు పార్శి సరిత , 45వ వార్డు ఆకుల అభిమన్యు, 46 కోయల్కర్ కన్నయ్య, 47 మెట్టు స్నేహ, 48వ వార్డు ఫెరోస్ సుల్తానా, 49వ వార్డు మహమ్మద్ ఇసాక్ షేరు పోటీ చేస్తున్నారు.

# సూపర్ మ్యాక్స్ కంపెనీలో దొంగతనంపై సమగ్ర విచారణ చేసి అసలు దొంగలను అరెస్ట్ చేయాలి

**- కార్మిక సంఘాల నాయకులు.**

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ కంపెనీ జేఏసీ,పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కంపెనీ గేటు ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టి యుసి,బీఆర్ఎస్ కేవి,సంఘాల నాయకులు మద్దతు పలికారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ.ఉమామహేష్,ఏఐటియూసి మండల కార్యదర్శి వి.హరినాథ్ రావు,సిపిఐ మండల కార్యదర్శి కె.స్వామి,బిఆర్ఎస్ కెవి రాష్ట్ర నాయకులు రవిసింగ్, ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర కార్యదర్శి గుంజా శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని సూపర్ మ్యాక్స్ కంపెనీలో మిషనరీని గుట్టు చప్పుడు కాకుండా వారాలు వారాలు కంపెనీలో తిష్టవేసి జీడిమెట్ల నుండి హిమాచల్ ప్రదేశ్ కు తరలించడం జరిగిందని తరలించే క్రమంలో లారీలు పెట్టింది ఎవరని వారు ప్రశ్నించారు.మిషనరీ కి సంబంధించిన బిల్లులు జీడిమెట్లలో ఏ కంపెనీ నుంచి చేశారని,ఈ దొంగతనానికి సంబంధించి పూర్తిగా డబ్బులు ఖర్చు పెట్టి సహకరించిన పెద్దలు ఎవరన్నారు.దీని వెనకాల ఎంత పెద్ద మనుషులున్నా మిషనరీ దొరికిన పరిశ్రమ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఒకవైపు కార్మికులేమో మూడు సంవత్సరాల నుండి పెండింగ్ జీతాలు రాక,కంపెనీ నుండి రావాల్సిన బకాయిల గురించి జేఏసీగా ఏర్పడి కోర్టుల చుట్టూ,అధికార పార్టీల నాయకుల చుట్టూ,లేబర్ ఆఫీసులో చుట్టూ చెప్పులు,కాళ్లు అరిగేలాగా తిరిగినా కార్మికులకు రావలసిన బకాయలు రాక,లోను బకాయిలు చెల్లించలేక,పిల్లల ఫీజులు కట్టలేక,ఇంటి అద్దెలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే కార్మికులు పదుల సంఖ్యలో మానసిక బాధతో, గుండెపోటుతో మృతి చెందారని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వాళ్ళ అంత్యక్రియలు కూడా చందాలు వేసుకొని చేయవలసి వస్తుందని నాయకులు వాపోయారు.ఇంత జరుగు



తున్నా కార్మిక శాఖ అధికారులు గానీ, అధికార పార్టీల ఎమ్మెల్యేలు,మంత్రులు ఏమి చర్యలు తీసువడం లేదని ఎన్నికల సమయం లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు మేము మీకు అండగా ఉంటాం మా ప్రభుత్వం రాగానే మీ సమస్యను పరిష్కారం చేస్తామని వాగ్దానాలు ఇచ్చారే తప్ప మూడు సంవత్సరాల నుండి సమస్యను పరిష్కారం చేయలేదని తెలిపారు.ఇప్పటికైనా కార్మిక శాఖ అధికారులు,ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సూపర్ మాక్స్ కార్మికులకు సరియైన న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో మేడ్చల్ జిల్లాలో ఉన్న అన్ని కార్మిక సంఘాల తో జేఏసీగా ఏర్పడి సూపర్ మ్యాక్స్ కార్మికుల సమస్య పరిష్కారం కోసం జీడిమెట్ల పరిశ్రమ నుండి కార్మిక శాఖ కార్యాలయం (అంజయ్య భవన్) వరకు వేల మందితో పాదయాత్రతో తరలి వెళ్తామని కార్మికులకు న్యాయం జరిగేలా ఐ.ఆర్.పి నిర్ణయం తీసుకోవాలని,ఈ దొంగతనం వెనకాల పాత యాజమాన్యం మల్హోత్రా మీద కార్మికులకు అనుమానం ఉన్నదని వెంటనే సీ.ఓ.సీ నుంచి పాత యాజమాన్యం మలహోత్రా ను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ మాక్స్ జేఏసీ నాయకులు ఐ.యస్.రావు, ఈశ్వర్ రావు,లక్ష్మారెడ్డి, సురేష్,రవీందర్,వనమా శ్రీనివాస్,సూపర్ మ్యాక్స్ కార్మిక సోదర,సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ మహోత్సవం లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాలనీలో లిశ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగాఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సిద్ధునోల సంజీవ్ రెడ్డి, వన్నీరు గణేష్, మైసిగారి శ్రీనివాస్, నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై జి హెచ్ ఎం సి కమిషనర్‌తో కొలన్ హన్మంత్ రెడ్డి భేటీ

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రజాసమస్యలపై లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల లోపాలు, అభివృద్ధి పనుల ఆలస్యం, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి పలు కీలక సమస్యలను కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కమిషనర్ గారు సమస్యలను సవివరంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ లో వెలసిన 168 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు స్వామివారి సేవలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆ వేణుగోపాలస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ & ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, మనోహర్, లక్ష్మణ్, పులి బలరాం, నర్సింగ్ మరియు స్థానిక డివిజన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్ బీఆర్ఎస్‌లో చేరిన విఠల్ నాయక్

**తాండూరు, ఫిబ్రవరి 3 నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి విఠల్ నాయక్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, విఠల్ నాయక్‌కు ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చేసిన అనుభవం పార్టీకి ఉపయోగపడుతుందని అన్నారు.విఠల్ నాయక్ మాట్లాడుతూ, పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## కిష్టాయిపల్లి లో శ్రీ షిరిడి సాయి బాబ దేవాలయ వార్షికోత్సవ పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ కిష్టాయిపల్లి గ్రామంలో వావిలాల ప్యాక్స్ వైస్ చైర్మన్ సందయ్యఇంద్రసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భరత్ కుమార్, దుండిగల్ మున్సిపల్ టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, మరియు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎబాపునగర్ ఈద్గా ను సందర్శించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ లోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఈద్గాను ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొని పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈద్గా ఒకేసారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని ఇది కుల, మత, ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ.. సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని పేర్కొన్నారు. ఈద్గా ను కాపాడుకునే భాధ్యత మనందరిపై ఉందని ఎవరు అపోహలకు గురవద్దని ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అందులో భాగంగా తాను కార్పొరేటర్ గా గెలిచిన వెంటనే ముస్లిం సోదరుల కొరకు ఈద్గా ఆవరణలో స్టోన్ ఫ్లోరింగ్ వేయించానని, అది ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నందున సీసీ ఫ్లోరింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాను, కబురుస్తాన్ లలో పరిశుభ్రత పాటించాలని పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్డు, స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై తదితరాలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని, సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాకీర్, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆజాం, గఫర్, జావేద్, ఖాదర్ ఖాన్, అశోక్, షేబాజ్ యాబా, టిల్లు, తాహెర్, దస్తగిర్, అలీం, అజాజ్, షకీల్, రియాజ్, ముక్రం, షాకీర్, గౌస్, ఖలీం, మహేష్ చారీ, ముంతాజ్ బేగం స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## బాచుపల్లి స్మశాన వాటిక తొలగింపు అంశంపై మంత్రి శ్రీధర్ బాబు కి వినతి

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీ నివాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా ఎంపీపీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో ఈ స్మశాన వాటిక అభివృద్ధి కోసం నిధులు కూడా కేటాయించారు.. ఈ నేపథ్యంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఐటి & పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నికలిసి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటిక అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దానిని కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు గారు సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బీ-ఫారాలు వచ్చినవారిలో ఆనందం రానివారిలో ఆవేదన.!

**నీలగిరి వార్త ప్రతినిధి 03/02/2026**

షాద్‌నగర్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీ–ఫారాలు పొందిన నాయకుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తుండగా, అవకాశం దక్కని పలువురు ఆశావహులు నిరాశలో కూరుకుపోయిన పరిస్థితి కనిపిస్తోంది. కొందరు నాయకులు ఆనందోత్సాహాలతో ప్రచారంలో బిజీగా ఉండగా, మరికొందరు కుంగిపోయి బాధపడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, ఆశావహులను ఈ సమయంలో పక్కన పెట్టకుండా పార్టీ నాయకత్వం గుర్తించి ధైర్యం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో అందరి సహకారం అవసరమైన వేళ, నిరాశలో ఉన్న నేతలను పట్టించుకోకపోతే పార్టీకి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.బీ–ఫారం రాకపోవడం ఓటమి కాదని, భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని నాయకులు స్పష్టంగా చెప్పి, కష్టపడిన కార్యకర్తలను సమన్వయం చేయాల్సిన బాధ్యత పార్టీ పెద్దలపై ఉందని అంటున్నారు. ప్రస్తుతం ఏర్పడిన ఆవేదనను సమయానికి తగ్గించకపోతే ఎన్నికల వాతావరణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎన్నికల్లో గెలుపు సాధించాలంటే విజయం పొందినవారితో పాటు నిరాశలో ఉన్నవారిని కూడా కలుపుకుని ముందుకు సాగాల్సిందేనని రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి.



# బౌరంపేట శ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న

- బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

బౌరంపేట, దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని శ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన జాతర ఉత్సవాల్లో బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇలాంటి సంప్రదాయ జాతరలు మన సంస్కృతి, ఆచారాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు" అనంతరం మల్లన్న జాతర విజయవంతంగా జరగడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళి యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల యాదయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్, మరియు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నిక ప్రచారంలో స్పీడ్ పెంచిన బిఆర్ఎస్

- 9,10వ వార్డులో మాజీ వైస్ చైర్మన్ దీపా నర్సిములు దంపతుల ప్రచారం

**తాండూరు,ఫిబ్రవరి3 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ స్పీడ్ పెంచింది. మంగళవారం 9,10వ వార్డులలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ దీపా నర్సిములు దంపతులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమే అని ఆరోపించారు. ఈ సారి పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాం రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటువేసి గెలుపుంచండి - అభివృద్ధి చేసి చూపిస్తా

- 24వ వార్డులో బీజేపీ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మి కాంత్ ఇంటింటి ప్రచారం

**తాండూరు,ఫిబ్రవరి 3 నీలగిరి వార్త:**

బీజేపీ పార్టీకి ఓటువేసి గెలుపుంచండి... అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మి కాంత్ అన్నారు. తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో మంగళవారం 24వవార్డులో సాహు శ్రీలత లక్ష్మి కాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని అన్నారు. మరో సారి వార్డు ప్రజలు బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి గెలుపిస్తే మరింత అభివృద్ధి చేయించి చూపిస్తామని హామీ ఇచ్చారు.




## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తాండూరు, ఫిబ్రవరి 3 నీలగిరి వార్త :**

తాండూర్ పట్టణంలోని మల్ రెడ్డి పల్లి 1వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో అనంత్ రెడ్డి, దస్తగిరి నర్సిములు, కృష్ణతో పాటు మరి కొంత మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



# తాండూరు మున్సిపాలిటీలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యం

- అభ్యర్థులకు బీఫారమ్‌లను అందజేసిన రోహిత్ రెడ్డి

**తాండూరు,ఫిబ్రవరి 3 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపాలిటీలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు రోహిత్ రెడ్డి నివాసంలో బీఫారమ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు అభివృద్ధికి నిజాయితీగా పనిచేసే నాయకులను పార్టీ గుర్తించి అవకాశం ఇచ్చిందని ఆయన తెలిపారు.ప్రతి వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తాండూరు మున్సిపాలిటీలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా వివరాలు. ...**

వార్డ్ 1 నాగ లక్ష్మి (అనంత్ రెడ్డి) జనరల్ మహిళ,వార్డ్ 2 వినయ శీల (ఎబ్నిజార్) ఎస్సీ జనరల్,వార్డ్ 3 నిషా టునీసా (అమ్జద్) జనరల్ మహిళ,వార్డ్ 4 అనుష భాయి (భీమ్ సింగ్) జనరల్ మహిళ,వార్డ్ 5 ఇర్ఫానా బేగం (రజాక్) బీసీ మహిళ, వార్డ్ 6 అనిల్ ఆర్మీ జనరల్,వార్డ్ 7 ఇర్షాద్ బీసీ జనరల్,వార్డ్ 8 జావీద్ బీసీ జనరల్,వార్డ్ 9 దీప నర్సిములు బీసీ మహిళ,వార్డ్ 10 సాయిపూర్ నర్సిములు బీసీ జనరల్,వార్డ్ 11 రాజేష్ చారి బీసీ జనరల్,వార్డ్ 12 ఎండి యూసఫ్ బాబా బీసీ జనరల్,వార్డ్ 13 సురేష్ నాయక్ ఎస్టీ జనరల్,వార్డ్ 14 నాజియా సారా (అబ్రార్ లాలా) జనరల్ మహిళ,వార్డ్ 15



శోభా రాణి జనరల్,వార్డ్ 16 వసంత (యెర్రం శ్రీధర్) జనరల్ మహిళ,వార్డ్ 17 అఫ్రీన్ బేగం (మొసిన్) బీసీ మహిళ,వార్డ్ 18 సంజు జనరల్,వార్డ్ 19 బాంబినో ఎస్సీ జనరల్వార్డ్ 20 నవీనా (సంతోష్ గౌడ్) జనరల్ మహిళ,వార్డ్ 21 టిప్పు బీసీ జనరల్,వార్డ్ 22 భాస్కర్ జనరల్,వార్డ్ 23 పర్మిల జనరల్,వార్డ్ 24 కోట్రికె నాగ లక్ష్మి జనరల్, వార్డ్ 25 నసీరా భాను (అజాజ్) జనరల్ మహిళ,వార్డ్ 26 రూపాలి (బంటారం సుధాకర్) బీసీ మహిళ,

వార్డ్ 27 సుకన్య (బొప్పి కృష్ణ) బీసీ మహిళ,వార్డ్ 28 అనురాధ జనరల్,వార్డ్ 29 సిద్ధు గౌడ్ బీసీ జనరల్,వార్డ్ 30 సబియా ఫాతిమా జనరల్ మహిళ,వార్డ్ 31 యోగానంద్ బీసీ జనరల్,వార్డ్ 32 మహేశ్వరి సంతోష్ జనరల్ మహిళ,వార్డ్ 33 నరేందర్ గౌడ్ జనరల్,వార్డ్ 34 సుప్రిత (కరుణాకర్) బీసీ మహిళ,వార్డ్ 35 ఫాతిమా సఫియా (ఆసిఫ్) జనరల్ మహిళ,వార్డ్ 36 రూపా పాటిల్ (రుద్ర పాటిల్) జనరల్ మహిళ.

# కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానలు గెలవబోతున్నాం






అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు దిశ నిర్ధేశం

**తాండూరు, ఫిబ్రవరి 3 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానలు గెలవబోతున్నాం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభ్యర్థులకు దిశ నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ బీసీలకు 15,మైనారిటీలకు 9,ముదిరాజ్ సామాజిక వర్గంకు 5,కుర్వ సామాజిక వర్గంకు 01, గౌడ్స్ సామాజిక వర్గంకు 01,బ్రహ్మణ సామాజంకు 01,వైశ్యులకు 01,వీరశైవులకు 04,ఎస్టీ సామాజిక వర్గంకు 01,ఎస్సీ సామాజిక వర్గంకు 3, ఉప్పరి సామాజిక వర్గం01, మున్నూర్ కాపు 3, రెడ్డి సామాజిక వర్గంకు 01 ఇలా అన్ని వర్గలతో సామాజిక న్యాయం పాటించచడం జరిగిందన్నారు.కష్టపడ్డ కార్యకర్తలకు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున భీ ఫాం అందించడం జరిగిందని వివరించారు. ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ పై ఉండబోతుందని , అభ్యర్థులుగా మీరు ప్రతి ఓటర్ ను ఆశీర్వాదించేలా వారిని కలవండని చెప్పారు. చివరి ఓటు బ్యాలెట్ బాక్స్ లో పడే వరకు అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతిపక్ష నాయ కులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు,వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. రెండేళ్ళ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రతి కుటుంబంకు సంక్షేమ ఫథకాలు అందించిందని వాటిని ప్రజలకు వివరించాలని తెలిపారు. రెండేళ్ళ కాలం లో తాండూర్ మున్సిపల్ లో గతంలో చేయని పనులు చేయడం జరిగిందన్నారు.మన ప్రభుత్వం చేసింది ప్రజలకు అర్థం అయ్యో విధంగా ఓటర్లకు వివరించే భాద్యత అభ్యర్థులు, పార్టీ నాయకులదే అన్నారు. 30 స్థానల పైనే కాంగ్రెస్ పార్టీ గెలవబోతున్నాం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థులు, పార్టీ ఇంచార్జీలతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధార సింగ్ ,మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు నరేందర్ రాంశెట్టి,కోర్డినేటర్స్ ఇఫ్తాకర్, అశోక్ కుమార్, టౌన్ అధ్యక్షులు హాబీబ్ లాల ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు,వార్డ్ ఇంచార్జీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పిర్యాదులు బుట్ట దాఖలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ సర్కిల్ లో ప్రజావాణిలో మీయాపూర్ మక్త మహబూబ్పేట్ 44 సర్వేనెంబర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అనేక అక్రమ నిర్మాణాలపై 5 సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగులను సీజింగ్ బోర్డులు తొలగించి నిర్మాణాలు చేపడుతుంటే జి హెచ్ ఎం సి అధికారులు వారి దగ్గర మామూళ్లు తీసుకొని వదిలేస్తుండడంతో ఏలాంటి భయం లేకుండా సీజింగ్ బోర్డు తొలగించి యెదేచ్ఛగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా జిహెచ్ఎంసి అధికారులే దగ్గర ఉండి చేయించే విధంగా వ్యవహరిస్తున్నారు. మేము ఎన్ని కంప్లైంట్ ఇచ్చిన జిహెచ్ఎంసి అధికారులు వాటన్నింటిని పక్కనపెట్టి జిహెచ్ఎంసి అధికారులే బిల్డర్లకు కోర్టు నుంచి ఆర్డర్లు తెచ్చుకోమని సలహా ఇస్తూ వారిచ్చే డబ్బులకు దాసోహం అంటూ ప్రజల కోసం కాదు బిల్డర్ల కోసమే పని చేస్తున్నట్టుగా వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి అధికారుల, సిబ్బంది తీరును తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదును బుట్ట దాఖలు చేయకుండా వారందరి పైన క్రిమినల్ చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు మేము ఇచ్చిన కంప్లైంట్ పై కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వారికి అండగా ఉండి జిహెచ్ఎంసి అధికారులే సలహాలు ఇవ్వడాన్ని మేము ఇచ్చిన నోటీసులు వారికి చూపెట్టి డబ్బులు వసూలు చేసుకుంటున్నా అధికారులపై విజిలెన్స్ డిపార్ట్మెంట్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు వీరిపైన ఫోకస్ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ విషయంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ సిపి




, మియాపూర్ సర్కిల్ 48, ఏసీపి కి ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించి సీజింగ్ చేసిన బిల్డింగ్లను కన్స్ట్రక్షన్ చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఏ అనుమతులు లేకుండా కట్టే మిగతా బిల్డింగ్లను కూడా ఎక్కడికక్కడ సీజ్ చేయవలసిందిగా కోరుతూ ప్రజలకు జిహెచ్ఎంసి అధికారులపై నమ్మకం కుదిరే విధంగా చూడాలని మనవి చేస్తున్నాను. దయచేసి పేద, మధ్య తరగతి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను 44 సర్వే నెంబర్లో ఎలాంటి అనుమతులు లేకుండా కట్టే బిల్డింగులలో ఎవరు కొనకూడదని కొన్నవారు ఇబ్బందులు పడతారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తౌటిరెడ్డి సంతోష్ రెడ్డి తెలిపారు.

# ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం లో పాల్గొన్న పుప్పాల భాస్కర్

**నీలగిరివార్త ప్రతినిధి**
**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నల్ల గుట్ట లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో శ్రీ దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , రుద్ర అశోక్ మరియు పోలే శ్రీకాంత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు స్వామి గారిని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ఈ సందర్భంగా శ్రీ దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి మాట్లాడుతూ, "శివభక్తులందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాం. ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమైన కార్యం. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ధర్మం నిలబడుతుంది, సమాజంలో ఐక్యత పెరుగుతుంది. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, యాదిలాల్ ,రాజు, చంద్రమోహన్ రెడ్డి , స్థానిక నాయకులు, శివభక్తులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫారాలు అందించిన ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పట్టణ సర్వతో ముఖాభి వృద్ధికి ప్రజల ఆశీర్వాదం ఎంతో అవస రమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ మున్సిపాలిటీ 20కి 20వార్డులకు కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫారాలు అందజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 వార్డుకు 20 మంది అభ్యర్థులకు పార్టీ బీఫారాలను నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారితో కలిసి వార్డు అభ్యర్థులకు బీ - ఫారాలు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. దేవర కొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టికోణంతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల మద్దతు పొందాలని ఆకాంక్షిం చారు.దేవరకొండ మున్సిపాలిటీలో వంద శాతం కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తారు. దేవరకొండలో తప్పకుండా చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం.కాంగ్రెస్ కార్య కర్తలు, నాయకులు ఎలాగైతే కష్టపడి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారో, అదేవిధంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్య ర్థుల గెలుపుకోసం కృషి చేయాలి అని అన్నారు.మున్సిపాలిటీలకు ఇచ్చే ప్రతి హామీని నెరవేర్చి, అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. వార్డు సభ్యుల .పొన్నబోయిన భూదేవి- సైదులుఅంకూరి శివ ప్రసాద్.అంకురి సుమలత - రాజేష్మహ్మద్ రయీస్. గోవిందు పద్మ - జగతయ్యయండి. యూనుస్హన్మంతు సాయి చంద్ర గౌడ్కేతావత్ అజయ్ నలగాసు మంగ - విజయ్ యాదవ్.గుద్దేటి మాధవి - సత్యనారాయణషేక్ నవీద్బిజిలి అంకు లమ్మ - యాదయ్యపులిజాల చందన- ఆదిత్య గాజుల సావిత్రి - మురళి జువేరియా తబస్సుం - మహమ్మద్ నవాజ్ అహ్మద్ ముడావత్ జయప్రకాష్(జేపీ) ఏకుల కరుణాకర్ఉప్పల శ్రీనివాసులుపున్న శైలజ వెంకటేశ్వర్లు (చైర్ పర్సన్ అభ్యర్థి) ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17 వ, వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఏకుల కర్ణాకర్ (వైయస్ )కు బీఫామ్స్ అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మునిసిపాలిటీలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా సంతోషిమాత కాలనీ సంజయ్ కాలనీ 17 వ, వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకుల కర్ణాకర్ (వైయస్)కు మంగళవారంభీఫారం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాంపు కార్యాలయంలో దేవరకొండ సంతోషిమాత కాలనీ సంజయ్ కాలనీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం వార్డు వార్డు ప్రజలు కృషి చేయాలని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆయా వార్డు ప్రజలు గెలిపించాలని కోరారు. ఏకుల కర్ణాకర్( వైయస్) అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, ఎండి యూనుస్,నజీర్ అహ్మద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ గా పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్గా బీసీ మహిళ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లను మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రకటిస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పున్న శైలజ వెంకటేశ్వర్లను చైర్పర్సన్ గా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన అనుభవం కలిగిన పున్న వెంకటేశ్వర్లు ఎన్నో పర్యాయాలు పార్టీ కోసం అండగా ఉన్నారని ఆయన సేవలను గుర్తించి మున్సిపల్ చైర్పర్సన్ గా తన శ్రీమతికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ గెలుపుతో దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని తెలిపారు.



# దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, డిసిసి పున్న కైలాస్ నేత

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేరేయడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు సంవత్సరా లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చేరువయ్యాయని అభివృద్ధి మంత్రంగా పట్టణంలోని 20 వార్డులకు స్పష్టమైన మెజారిటీ ప్రజలు అందిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రితో దేవరకొండ ఎమ్మెల్యే దేవరకొండ పట్టణ అభివృద్ధి పట్ల నిధు లను మళ్లించడం కోసం అహోరాత్రులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 వార్డులలో అభ్యర్థులను అన్ని సామాజిక కోణంలో గెలిచే అభ్యర్థు లకు టికెట్లను అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి అభ్యర్థి గెలుపు గుర్రాలేనని వారిని తక్కువ అంచనా వేయడం కుదరదని కొన్ని సర్వేల ఆధారంగా అన్ని సామాజిక కోణంలో టికెట్లను అందిం చామని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు రుణపడి ఉంటామని పార్టీ లైను దాటిన వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ప్రజలు అభ్యర్థు లకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు . పట్టణాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు మరొక 50 కోట్లతో నిధులు ముఖ్యమంత్రులతో మంజూరు చేయిస్తానని పట్టణాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో నిలపడానికి కృషి చేస్తానని దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు . కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న 20 వార్డు మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి, తిమ్మాపురం పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర సుర్జిత్ యాదవ్, ఆరవ వార్డు కు చెందిన చిత్రం వినోద్, 15వ వార్డుకు చెందిన ఎండి ఐదో వార్డుకు చెందిన సేవ్యలను పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎంఎస్ సిరాజ్ ఖాన్ ,మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ఎండి యునుస్, నజీర్ అహ్మద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 3 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంకూరి సుమలత రాజేష్

- బీఫారాన్ని అందించిన ఎమ్మెల్యే డిసిసి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అంకురి సుమలత రాజేష్ కు మంగళవారం పార్టీ కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిసిసి లు మాట్లాడుతూ మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంకురి సుమలత రాజేష్ కు పార్టీ బీఫారాన్ని అందించామని ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. 20 వార్డులలోని అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని అన్నారు. తాను సైతం వార్డులలో ప్రచారం నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ఎండి యూనుస్, నజీర్ అహ్మద్ ,తదితరులు ఉన్నారు.



# గెలుపు గుర్రాలకే బిఆర్ ఎస్ టిక్కెట్లు - సీట్ల ఎంపికలో అందరికీ సమన్యాయం

- మాజి మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి- సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్లకు సీనియర్లకు, ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు..

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మహానగరాలకు దీటుగా సూర్యాపేటను తీర్చిదిద్దామని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యా లయం లో మంగళవారం నాడు విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ పరిశు భ్రంగా ఉన్న పట్టణాన్ని రెండేళ్లలో పాల కులు ఆగం చేశారని చెప్పారు. 2014 కు ముందు తరువాత అన్న రీతిలో సూర్యాపేటలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే సూర్యాపేటను జిల్లాగా మార్చుకున్నామని, మెడికల్ కాలేజ్, కలెక్టరేట్, ఎస్పి ఆఫీస్, మహాప్రస్థానం ఇలా అనేక అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాయని చెప్పారు. రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ట్యాంక్ బండ్, బోటింగ్, పార్కులతో ఆహ్లాదాన్ని పెంచా మని చెప్పారు. అన్ని రంగాల అభివృద్ధితో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుకున్నామని అన్నారు. కారు గుర్తు బిఆర్ ఎస్ అభ్యర్థి గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, వచ్చిన నిధులను వాపస్ పంపారని చెప్పారు. అభివృద్ధి చేసిన బిఆర్ ఎస్ కు పట్టం కట్టాలని, 48 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు బలంగా ఉన్నా రని, భారీ మెజార్టీతో మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని భీమా వ్యక్తం చేశారు . ప్రస్తుతం కొత్తగా అభివృద్ధి మాట దేవుడెరుగ, ఉన్న చెట్లకు నీళ్లుపోసే దిక్కులేదని అన్నారు. సిపిఎం, సిపిఐ కూడా బిఆర్ ఎస్ కు సహకరిస్తునందుకు ధన్యవాధాలు తెలిపారు. అందరి సహకారంతో అత్యధిక మెజార్టీ తో గులాబీ జెండా ఎగరడం ఖాయమని చెప్పారు. ఈ సమావేశంలో మాజి ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్, మాజి మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వై. వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, పుట్ట కిషోర్, పాషా , కోడి సైదులు యాదవ్ , కక్కిరేణి నాగయ్య, బండారు రాజా తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ ఎస్ పార్టీలో చేరిన యండి లతీఫ్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన యండి లతీఫ్ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పాల్వాయి స్రవంతి, కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## 20వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ కు బీఫామ్స్ అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త




దేవరకొండ మునిసిపాలిటీలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు కు భీఫారం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో దేవరకొండ పట్టణ 20 వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ గా ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమె గెలుపు కోసం వార్డు వార్డు ప్రజలు కృషి చేయాలని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆయా వార్డు ప్రజలు గెలిపించాలని కోరారు. మొట్టమొదటిసారి దేవరకొండ బీసీ మహిళ చైర్పర్సన్ గా అవకాశం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముచితమైనటువంటి స్థానం కల్పిస్తుందని మహిళ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, ఎండి యూనుస్,నజీర్ అహ్మద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రసాద్ ఆధ్వర్యంలో

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశం

**అన్నపురెడ్డిపల్లి,ఫిబ్రవరి 3,నీలగిరి వార్త న్యూస్:-**

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశంలో జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రసాద్ సందర్శించి మండల పరిధిలో విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేశారు,ముఖ్యంగా మండల పరిధి లో గర్భిణీలు అందరూ ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే కాన్పులు అయ్యేలాగా ప్రోత్సహించాలని తెలియజేసినారు,తల్లి బిడ్డల ఆరోగ్యం విషయంలో ఏమాత్రం అలసత్వము వహించవద్దని అన్నారు,పిల్లలందరికీ 100 శాతం వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా అందించాలని, రక్తపోటు మధుమేహం వ్యాధిగ్రస్తులకు ప్రతినెల ఆశా కార్యకర్తల ద్వారా మందులు సరఫరా చేయాలని క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు డే కేర్ సెంటర్ జిల్లా ఆసుపత్రిలో ప్రారంభించారు కావున మండల పరిధిలోని క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న రోగులు అక్కడికి వెళ్లేలా చూడగలరు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక,సిహెచ్ఓ సోమ్లా నాయక్, వాణి పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్తేర్ రాణి,హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు,మరియు ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.





# సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణం నాగేశ్వరరావు

- సమావేశానికి హాజరైన పెన్షన్ దారులు
- ప్రభుత్వ తీరును నిరసిద్ధాం... కనీస పెన్షన్ సాధిద్దాం
- జాగో... ఈపీఎస్ పెన్షనర్స్... జాగో
- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు పిలుపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిద్దాం... కనీస పెన్షన్ సాధిద్దాం... అంటూ ఈ నెల 9, 10, 11 తేదీలలో జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలలో ఉద్యోగ పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు ఎటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈపీఎస్ పెన్షనర్ల కనీస డిమాండ్లను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శిం చారు. అనేక ఏళ్లుగా చాలీచాలని పెన్షన్తో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి కనీస పెన్షన 9000 రూపాయలు కరువు భత్యం చెల్లించాలని, అర్హత కలిగిన పెన్షన్దారుల ందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని, వారి జీవిత భాగస్వామికి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని నిత్యవసర వస్తువులను సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ జీవిత భాగస్వామి అంత్యక్రియలకు 5000 రూపాయలు అందించాలని, ఇరువురికి రైలు, బస్సు ప్రయాణాలలో రైతులు కల్పించాలని, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, 2014 ఈ 609 ద్వారా చేసిన పెన్షన్ వ్యతిరేక తీర్మానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్ పెన్షనర్ల కనీస డిమాండ్ల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా దేశంలోని అన్ని ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయాల ఎదుట మూడు రోజులపాటు జరిగే ధర్నా, నిరసన కార్యక్రమాలలో పాలేరు డివిజన్ నుండి అధిక సంఖ్యలో పెన్షనర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏదునూతల రవికుమార్, ఉపాధ్యక్షులు నెల్లూరి వీరబాబు, జిల్లా కార్యదర్శి కె వెంకటరామారావు, పాలేరు డివిజన్ గౌరవాధ్యక్షులు వల్లంచట్ల భాస్కరరావు, కార్యదర్శి చిట్ల భాస్కర్ రెడ్డి, అధ్యక్షులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కోశాధికారి దాసరి స్వామినాథం, కమిటీ సభ్యులు షేక్ బాషా, కొమ్మినేని భాస్కరరావు, బోయిన కొండలరావు, గోళ్ళ అచ్చాలు, టి యాదగిరి, జడ వెంకటకృష్ణయ్య, ఏలూరి కోటేశ్వరరావు, మందుల వీరస్వామి, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పరకాల మున్సిపాలిటీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు సాధు సర్వేశం ,9వ వార్డు మహిళ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దాసరి పద్మ ,బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్ బీజేపీ సీనియర్ నాయకులు గాజుల రంజిత్,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని,పరకాల పట్టణ అభివృద్ధి దిశగా బిఆర్ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 9వ వార్డు చెర్ల పరమేశ్వర్, బీజేపీ సీనియర్ నాయకులు గాజుల రంజిత్ పొన్నం శ్రీను, పగిండ్ల భాస్కర్ బిఆర్ఎస్ నాయకులు కనుకుంట్ల రాజేష్, సాదు భరత్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్వపన మండపంలో ముఖ్య అర్చకులు శ్రీ చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్కుమార్ శర్మలు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.




# గంజాయి స్మగ్లర్ల దాడిలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు గూడూరులో ఘన నివాళి

- సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో సంతాప సభ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిజామాబాద్ లో గంజాయి స్మగ్లర్ల దాడిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల గూడూరు ఎక్సైజ్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది..ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సీఐ బిక్షపతి మాట్లాడుతూ సౌమ్య విధి పట్ల చూపిన అంకితభావం ప్రతి ఎక్సైజ్ సిబ్బందికి స్ఫూర్తిదాయకం. గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై పోరాటంలో ప్రాణత్యాగం చేసిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణ అండగా నిలవాలి" అని పేర్కొన్నారు.అలాగే గంజాయి స్మగ్లింగ్ నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత అప్రమత్తతతో పని చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ సిబ్బంది, అధికారులు పాల్గొని సౌమ్యకు నివాళులర్పించారు.




# మెడికల్ పీజీ సీట్ల రిపోర్టింగ్ గడువు పొడిగింపు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మెడికల్ పీజీ సీట్ల రిపోర్టింగ్ గడువు పొడిగింపు రెండో విడత మేనేజ్మెంట్ కోటాలో మెడికల్ పీజీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందిన అభ్యర్థుల సౌకర్యార్థం రిపోర్టింగ్ గడువును రెండురోజులు పొడిగించారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారులు సోమవారం ఈ ప్రకటన విడుదల చేశారు. గడువు సోమవారంతో ముగియనుండగా, ఈ నెల 4వ తేదీ వరకు అవకాశం కల్పించారు. దీంతో అభ్యర్థులకు ఊరట లభించింది.



# సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోవిందరాజుల స్వామి దేవస్థానం గోశాల పై

- దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ విచారణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందరాజుల గుట్ట దేవస్థానము గోశాల విషయంలో తరచుగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ చేశారు ,వారు చెప్పిన విషయం గతంలో శ్రీ గోవిందరాజుల స్వామి దేవస్థానానికి సంబంధించి ఇలాంటి గోశాల లేదని ఇప్పుడు దేవస్థాన గుట్ట ప్రాంగణంలో నూతనంగా ఒక దాత సహాయ సహకారాలతో నిర్మించిన గోశాలయే శ్రీ గోవిందరాజుల స్వామి దేవస్థానానికి ప్రామాణికమని దీని యొక్క నిర్మాణంలో ఎలాంటి అక్రమాలు , అక్రమఆర్జనలు ఎవరి వద్ద పొందినట్లు అడిగినట్లు గాని మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని ఎవరైనా వీరిపైన ఇచ్చినట్లయితే సరైన ఆధారాలతో వస్తే తగిన దర్యాప్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ఎవరికైనా ఇట్టి విషయంపై అనుమానాలు ఉంటే దేవాదాయ అదనపు కమిషనర్ ని సంప్రదించగలరని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్ ,చింతకుల సునీల్ కుమార్, బొజ్జాక నరసానందం, ఆర్ హెచ్ పి జాతీయ అధ్యక్షులు మండల భూపాల్, యాట సత్యనారాయణ, పద్మ శ్రీనివాస్ ,మహిళా మణులు ధనలక్ష్మి, అరుణ, వాణి, కలమ్మ, సుమలత, సునీత, మంజుల, రజిత దేవస్థాన స్థానాచార్యులు వేణుమాధవ్ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ముఖ్య అర్చకులు అరుణ్ స్వామి, కిరణ్ స్వామి, రామస్వామి, పల్లం నాగరాజు, ప్రేమ్ కుమార్, నవీన్, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలను వ్యాపారంగా మార్చిన పాలక పార్టీలు

- రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చిన బూర్జువా పార్టీలు.
- ప్రజా సమస్యల పరిష్కారం, రాజకీయ విలువలకై ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) పోటీ.
- ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ప్రజాసేవ కోసం ఏర్పడిన రాజకీయాలను వ్యాపారంగా మార్చి లబ్ధి పొందడమే ధ్యేయంగా రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రలోభాలతో పాలక పార్టీలు ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీస్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేయాల్సిన పాలక పార్టీలు స్వార్థంతో అధికారం కోసం ఎన్నికల్లో గెలవడానికి విలువలను మంటి తప్పుడు పద్ధతుల్లో ఓటర్లను ప్రభావితం చేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్న సమస్యలపై చిత్తశుద్ధిలేని పాలకులు సమస్యలను మరింత పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతికి నిజాయితీకి రాజకీయ విలువలకు నిలువుటద్దంగా నిలిచిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ లాంటి త్యాగధనుల ఆశలు ఆశయాలకు భిన్నంగా పాలక పార్టీలు వ్యవహరించడం దారుణం అన్నారు. అందుకని ప్రజలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి పోరాడడానికి ఎర్రజెండా నిత్యం పరితపిస్తుందని దోపిడీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతుందని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా నిలబడుతుందని ఈ క్రమంలో ప్రజా సమస్యలను ఎజెండాగా చేసుకుని రాజకీయ విలువలను కాపాడడానికి ఎంసిపిఐ(యు) నిరంతరం ప్రయత్నిస్తుందని అందుకోసమే మున్సిపల్ ఎన్నికల్లో ఐదు వార్డుల్లో పోటీ చేస్తున్నట్లు ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య కుసుంబ బాబూరావు వంగాల రాఘవుల డివిజన్ నాయకులు కలకొట్ల యాదగిరి దామ సాంబయ్య మహమ్మద్ అలీ సాబ్ కర్నే సాంబయ్య చెక్క వెంకటయ్య ఏఐసిటియు జిల్లా కోశాధికారి మాశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లోని కుక్కల బెడద నివారించడానికి

- నూతన పరికరాలను సిబ్బందిని అందుబాటు లోకి తేవాలి.
- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డివిజన్లో కుక్కల బెడద ను నివారించ డానికి సిబ్బంది సంఖ్యను పెంచుతూ నూతన పరికరములను సమకూర్చాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు మంగళవారం రోజున మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కుక్కలను పట్టుకు వెళ్లే సిబ్బందితో కార్పొరేటర్ మరుపల్ల రవి ఎంహెచ్ఓ రాజేష్ లు పలు ప్రాంతాలు తిరుగుతూ కుక్కలను పట్టే పనితీరును వారు పరిశీలించినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ రామస్వామి గుడి ప్రాంతంలో ఒక కుక్క సైర్య విహారం చేస్తూ 11 మందిని కాటు వేసి గాయపరిచినందున వరంగల్ మహా నగర పాలక సంస్థ సంబంధిత అధికారులు ఎం.హెచ్.ఓ రాజేష్ డాక్టర్ గోపాలరావు దృష్టికి తీసుకురావడం వల్ల వారు కుక్కలను పట్టుకు వెళ్లే సిబ్బందిని పంపించిన్నారు డివిజన్లో గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతుంటే ప్రజలు పిల్లలు ఒంటరిగా బయటికి వెళ్లలేక పోతు న్నారన్నారు కుక్కల వలన పిల్లలు ఇంట్లో నుండి పాఠశాలలకువెళ్ళలేని పరిస్థితి నెలకొంది కుక్క లను పట్టుకు వెళ్లే సిబ్బంది తక్కువగా ఉన్నందున సిబ్బందికి దొరకడం లేదన్నారు సిబ్బందిని చూసి కుక్కలు పరిగెత్తుతున్నాయి అన్నారు సిబ్బందికి సరియైన పరికరం లేక పట్టుకున్న తర్వాత కూడా జాలీల నుండి కుక్కలు తప్పించుకు



వెళుతున్నాయని ఆయన అన్నారు ఇప్పటికైనా మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ చొరవ చూపి కుక్కలను పట్టుకు వెళ్లే సిబ్బంది సంఖ్యను పెంచి నూతన జాలీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు రామస్వామి టెంపుల్ టవర్ గల్లి ముకుంద కాలనీలో 9 కుక్కలను పట్టుకు వెళ్ళినారు 11 మందిని కరిచి గాయపరిచిన కుక్కను కూడా సిబ్బంది వెంటాడి దొరకబట్టి తీసుకువెళ్లి నారు వరంగల్ మహానగర పాలక సంస్థ ఎంహెచ్ఓ రాజేష్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మధుమోహన్ రెడ్డి భీమయ్య జవాన్లు కృష్ణ ఆదం లు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు. పరకాల అభివృద్ధి దిశగా టిఆర్ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎండి సబీర్,ఎండి ఖదీర్,ఎండి ఇర్ఫాన్,ఎండి యాకూబ్,ఎండి సమీర్, సద్దాం, తయ్యబ్, వసీం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని

- ఫిబ్రవరి.12 తేదీన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ బట్టల వర్తక సంఘం అధ్యక్షులు. గుండా ఓం నమశ్శివాయకి. కార్యదర్శి. కే ప్రభాకర్ రెడ్డి కి ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా సిఐటియు కార్యదర్శి ఆరూర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నది కార్మిక సంఘాలు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలని ఆరు సంవత్సరాల క్రితం 2019.2020. సంవత్సరములలో తెచ్చింది వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం నిరంతరం పోరాడితే ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము శీతా కాల పార్లమెంట్ సమావేశంలో సమ యంలో మోడీ ప్రభుత్వం హడావుడిగా 4 లేబర్ కోర్స్ పై నోటిఫై చేసింది 40. కోట్ల సంఘటిత అసంఘటిత కార్మిక కుటుంబాలు రోడ్డున పడేలా చేసి బడా కార్పొరేట్ సంస్థలను లాభం చేకూర్చేలా ఈ బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టాలని లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఐక్యంగా సమరశీల పోరాటాలు చేయాలని కోరడం



జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు ఆల్ షాప్ వర్కర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి గున్నాల ప్రభాకర్. సిఐటియు గుమస్తా సంఘం నాయకులు పులి మాటి శివ. మూడెడ్ల ఉపేందర్ . రాజు. పందిళ్ళపల్లి మురళి. పులిపాటి భాస్కర్. తుమ్మ మహేష్. గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన హోంగార్డుకి ఆర్థిక సాయం అందించిన ట్రాఫిక్ పోలీసులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ డి. శ్యామ్ బాబు గత నెల 22వ తారీఖున తన ఇంటి నిర్మాణం పనుల్లో నిమగ్నమై ఉండగా, ఆకస్మికంగా కుక్కలు మీదకు రావటంతో, కాలుజారి భవనం మీద నుండి కింద పడిన హోంగార్డుకు వెన్నుపూస, కాలుకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి, గాయపడిన భాగాలకు శస్త్ర చికిత్సలు చేయించడంతో, పెద్ద మొత్తం చికిత్స ఖర్చు కావడం తో ఈ ఖర్చు హోంగార్డుకు భారం అయినట్లుగా భావించి వెంటనే స్పందించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా 50వేల రూపాయలను సేకరించడం తో పాటు, హాస్పిటల్ యాజమాన్యంతో ముచ్చటించి, చెల్లించాల్సిన చికిత్స బిల్లులో మరో 45 వేల రూపాయల మినహాయింపు లభించడం జరిగింది. మంగళవారం హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి, గాయపడిన హోంగార్డును పరామర్శించి, సిబ్బంది సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.



# వేములవాడ బీజేపీ వార్డు కౌన్సిలర్ల లిస్ట్ విడుదల చేసిన బీజేపీ పట్టణ శాఖ



- పార్టీ బీ ఫామ్ లు అందజేసిన
- వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్
- రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బీజేపీ పట్టణ కౌన్సిలర్ల జాబితాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ బిజెపి అభ్యర్థులు

1. మేకల రేనా
2. గుడిసె లక్ష్మి
3. చిట్యాల లక్ష్మి
4. రేగుల రాజ్ కుమార్
5. లాల శ్రీలత
6. పల్లపు లక్ష్మణ్
7. సామల శివాని
8. మైలారం శ్రీనివాస్
9. శాతాని అనూష
10. మంగేరీ స్వప్న
11. ద్వారక శ్రీదేవి
12. సార్ల చారి
13. పారేటి శ్రీలత
14. లక్కాకుల శ్రీనివాస్
15. ముదాం శంకర్
16. వంగల శ్రీనివాస్
17. కొండ్లపు చిన్న ముత్యం
18. కాసారపు అభిషేక్
19. రేగుల రాధిక
20. కుమ్మరి శంకర్
21. మహంకాళి శ్రీనివాస్
22. బచ్చు శిరీష
23. బోనాల సాగరిక
24. రాపెల్లి శ్రీధర్
25. బిల్ల కృష్ణ
26. మామిండ్ల అనుష
27. రేగుల రేణుక
28. ప్రతాప హిమబిందు

# మేడారం మహా జాతర సందర్భంగా

- ఒక మైనర్ బాలికపై అత్యాచారం అత్యాచార యత్నం జరిగిందంటూ వస్తున్న వార్తలు అవాస్తవం.
- సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ములుగు జిల్లా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మేడారం మహా జాతర సందర్భంగా ఒక మైనర్ బాలికపై అత్యాచారం లేదా అత్యాచార యత్నం జరిగిందని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో కొన్ని వదంతులు ప్రచారంలో ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది.నార్లాపూర్ పోలీసులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపారు. విచారణలో, అటువంటి సంఘటన ఏదీ జరగలేదని పైన పేర్కొన్న ఆరోపణ పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనది సత్యదూరమైనదని తేలింది.కాబట్టి, ఈ సంఘటనకు సంబంధించి ఎవరైనా సోషల్ మీడియాలో లేదా ఇతర మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారం, వదంతులు లేదా తప్పుదోవ పట్టించే వార్తలను ప్రచారం చేస్తే, వారిపై చట్ట ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడమైనది.

# హుస్నాబాద్ అభివృద్ధి కాంక్షించి ఓటేయండి - మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ఫిబ్రవరి03 నీలగిరి వార్త

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎన్నికలకు సంబంధించి పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు పార్టీ కి చెందిన 20 మంది అభ్యర్థులను ఫైనల్ చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 20 మంది అభ్యర్థులను గెలిపించాలని హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేశారు.గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఆమోదిస్తూ 20 సీట్లు గెలిపిస్తే మాకు నూతన ఉత్సాహంగా మరింత పని చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడానికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ,250 పడకల ఆసుపత్రి, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని,పట్టణంలో ఫోర్ లైన్ రోడ్డు, కరీంనగర్ నుండి ఫోర్ లైన్ రోడ్డు చేస్తున్నట్లు చెప్పారు.ఎల్లమ్మ చెరువు ద్వారా కాలువల అభివృద్ధికి రూ.2.70 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని,కొత్త చెరువు లో రూ.8.5 కోట్లతో మత్తడి కాలువల అభివృద్ధి చేస్తున్నామని,పల్లె చెరువు అభివృద్ధి చేస్తున్నానని చెప్పుకొచారు.ఆర్టీఏ కార్యాలయం టెండర్ పూర్తైందని, స్విమ్మింగ్ పూల్ శంకుస్థాపన చేసుకోవాల్సిందని కానీ ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయిందని అన్నారు.రూ.2 కోట్లతో మోడల్ స్కూల్ పక్కన చిల్డ్రన్ గేమ్స్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని,దేవతల బావి దగ్గర ,వెజిటేబుల్ మార్కెట్ దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు,అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు, భైరవ స్వామి గుడి,ట్రెక్కింగ్ , మహా సముద్రం గండి ద్వారా టూరిజం అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఎలాంటి షాపింగ్ కాంప్లెస్ లు ఉన్నాయో హుస్నాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని, 35 ఎకరాల్లో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని,మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని,హుస్నాబాద్ పట్టణంలో ఆటలకు సంబంధించిన విగ్రహాలు ,యోగా తదితర వాటిని ఏర్పాటు చేశామన్నారు.భారీ వర్షాలతో పట్టణంలో నీళ్లు వచ్చిన కారణంగా రూ.8 కోట్లతో మార్కెట్ యార్డు నీటిని తరలించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భవిష్యత్ లో పట్టణంలో ముంపు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.కాంగ్రెస్ అభ్యర్థులను సర్వే చేసి ప్రకటించుకున్నామనిఎవరు అసంతృప్తి తో లేరని, నామినేషన్ వేసినవారు కూడా విత్ డ్రా చేసుకున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు కానీ మేము పట్టణంలోనే 500 ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు చేశామని, నూతన రేషన్ కార్డులు పంపిణీ ,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామన్నారు.హుస్నాబాద్ అక్కన్న పేట రామవరం రోడ్ల అభివృధి జరుగుతుందని,కోహెడ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని,అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు.మా నాయకత్వం అంతా కలిసి హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ఎక్కడికి వెళ్ళినా హుస్నాబాద్ అంటే గౌరవం పెంచేలా చేస్తున్నా.హుస్నాబాద్ మున్సిపాలిటీ గెలిపించండి.పట్టణానికి రింగ్ రోడ్డు ,ఎల్లమ్మ చెరువు నుండి డ్రింకింగ్ వాటర్ చుట్టూ ఉన్న 10 ఊర్ల అభివృద్ధి ప్రణాళిక.. వెజిటేబుల్ మార్కెట్,ఫిషరీస్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్న, కోతుల వల్ల రైతులకు ఇబ్బందులు వస్తున్నాయి.. కోతులు లేకుండా చర్యలు తీసుకుంటాం. గతంలో బలవంతంగా ఈ ప్రాంతాన్ని తీసుకుపోయి సిద్దిపేట జిల్లాలో కలిపారు.హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం.20 స్థానాల్లో గెలిపించండి మరింత ఉత్సాహంగా పని చేస్తామని అన్నారు.

# రైతులకు యూరియా యాప్ పై అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 3

నల్గొండ జిల్లా చండూరు మండలం తిమ్మారెడ్డిగూడెం రైతువేదికలో వ్యవసాయ అధికారి నాగార్జున ఆధ్వర్యంలో యూరియా యాప్పై అవగాహన సదస్సు నిర్వహించారు.యాప్ వాడకంలో రైతులు సాంకేతిక ఇబ్బందులను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.యూరియా బుకింగ్ ప్రక్రియలోని మెలికలను, యాప్ను సులువుగా ఎలా ఉపయోగించాలో రైతులకు వివరించారు.ఎరువుల కొరత లేకుండా ముందస్తుగా ఎలా ఆర్డర్ చేయాలో అవగాహన కల్పించారు.అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వేములవాడ మున్సిపల్ ఎన్నికలు 28 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు రిటర్నింగ్ అధికారికి బీ-ఫారాల సమర్పణ

- బి-ఫారాలు అందజేసిన మున్సిపల్ ఎలక్షన్ కో ఆర్డినేటర్ గూడూరి ప్రవీణ్

- బిఆర్ఎస్ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల బరిలో నిలిచే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితా ఖరారైంది. నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు 28 వార్డులకు సంబంధించిన అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు అభ్యర్థుల ప్రకటన అనంతరం పార్టీ ముఖ్య నేతలు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల అధికారులకు బీ–ఫారాలను అందజేశారు మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ గూడూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు పొలాస నరేందర్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి రామచంద్రం, అఖిలేష్ కలిసి ఈ ఫారాలను సమర్పించారు వార్డుల వారీగా పక్కా వ్యూహంతో సమర్థులైన అభ్యర్థులను బరిలోకి దించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీ–ఫారాల సమర్పణతో వేములవాడలో ఎన్నికల సందడి ఒక్కసారిగా పెరిగింది ఈ సారి కూడా బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశబావం వ్యక్తం చేశారు.






# 300 కోట్లతో అభివృద్ధి చేసింది మేమే ఓటు అడిగే హక్కు మాదే చల్మెడ

- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శూన్యం: వేములవాడ అభివృద్ధిపై చల్మెడ సూటి ప్రశ్నలు

- వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేములవాడ మున్సిపల్ పరిధిలో సుమారు 300 కోట్ల రూపాయలతో ఊహించని అభివృద్ధి జరిగిందని, అందుకే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉందని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు స్పష్టం చేశారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా కాలయాపన తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో 90 కోట్లతో గుడిచెరువు సుందరీకరణ, 47 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా 9 వేల నల్లా కనెక్షన్లు, బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధికి 18.5 కోట్లు వెచ్చించిన ఘనత తమదేనని గుర్తుచేశారు. మిడ్ మానేరు నుండి పైపులైన్ ద్వారా గుడిచెరువును నిండుకుండలా మార్చామని, రైతు బజార్, మున్సిపల్ పార్కు వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు రోడ్ల పనులు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని, వారి నిర్లక్ష్యం వల్ల పట్టణమంతా దుమ్ముతో నిండిపోయిందని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గుడిని కూల్చడం తప్ప, ఎంత ఖర్చు చేశారు, ఏ అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గూడూరు ప్రవీణ్, న్యాలకొండ అరుణ, పొలాస నరేందర్, సిరిగిరి చందు 28 వార్డుల అభ్యర్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# కామారెడ్డి మున్సిపల్ బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్లుగా పోటీచేసే అభ్యర్థుల జాబితాను పార్టీ ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మొదలుకుని నామినేషన్ ఉపసంహరణ వరకు బీఆర్ఎస్ నుంచి పోటీలో ఎవరుంటారనేది పార్టీ గోప్యంగా ఉంచింది. అభ్యర్థుల వివరాలు బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంది. మంగళవారం నామినేషన్ ఉపసంహరణ తర్వాత బీ ఫారాలు పొందిన అభ్యర్థుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. 49 వార్డుల్లో 48 వార్డుల అభ్యర్థులను ప్రకటించగా.. ఆరో వార్డులో అభ్యర్థి లభించలేదని తెలిసింది. దాంతో ఆ వార్డులో బీఆర్ఎస్ నుంచి ఎవరూ పోటీ చేయడం లేదు.

**బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే..**

ఒకటో వార్డు మేడిపల్లి చిన్న నర్సయ్య, రెండో వార్డు రాథోడ్ మహిపాల్, మూడో వార్డు నీరడి సందీప్, నాలుగో వార్డు షేక్ ముఖీద్, ఐదో వార్డు తురు మంజుల, ఏడో వార్డు ఫరీన్ ఖాతూన్, ఎనిమిదో వార్డు చీటి పాండు రంగారావు, తొమ్మిదో వార్డు నిట్టు రఘుపతి, 10వ వార్డు పెద్దోళ్ల జ్యోతి, 11వ వార్డు మంచాల అనిత, 12వ వార్డు కాసర్ల గోదావరి, 13వ వార్డు కోటపల్లి గంగమణి, 14వ వార్డు మాసుల అంజలి, 15వ వార్డు పడాల పద్మ, 16వ వార్డు గుంజ జ్యోతి, 17వ వార్డు లోలం శ్రీనివాస్, 18వ వార్డు మీర్జా హఫీజ్ బేగ్, 19వ వార్డు నాతిపల్లి మల్లేష్ యాదవ్, 20వ వార్డు ఆంద్రాసి సుజాత.

21వ వార్డు జువ్వాజి శిల్పాశ్రీ, 22వ వార్డు హుమెరా ఖాతూన్, 23వ వార్డు ముస్కాన్, 24వ వార్డు సిరిసిల్ల భారతి, 25వ వార్డు అధికం రమేష్ గౌడ్, 26వ వార్డు సంగి మోహన్, 27వ వార్డు గోపు బాలమణి, 28వ వార్డు మామిండ్ల లక్ష్మి, 29వ వార్డు మహమ్మద్ నజీరొద్దీన్, 30వ వార్డు ఖైసర్ బేగం, 31వ వార్డు సయ్యద్ ఎజాజ్ హుసేన్, 32వ వార్డు గాజుల కుమార్, 33వ వార్డు కుంబాల రవి, 34వ వార్డు నిట్టు గీతారాణి, 35వ వార్డు పోలీస్ సంపూర్ణ బాయి, 36వ వార్డు గైని రాణి, 37వ వార్డు అర్కల ప్రభాకర్, 38వ వార్డు సమీమ్ షేక్, 39వ వార్డు పాత హన్మాండ్లు, 40వ వార్డు వంగా లత, 41వ వార్డు రాపల్లి నవ్య, 42వ వార్డు షేక్ పర్వీన్ బేగం, 43వ వార్డు పుల్లూరు సతీష్, 44వ వార్డు పిట్ల వేణుగోపాల్, 45 వ వార్డు కాల లక్ష్మి, 46వ వార్డు గెరిగంటి లక్ష్మీనారాయణ, 47వ వార్డు గెరిగంటి స్వప్న, 48వ వార్డు నాజియా బేగం, 49వ వార్డు పుల్లూరు జ్యోతి , ఆయా వార్డులలో పోటీ చేస్తున్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డులో జనసేన అభ్యర్థిగా మద్దర్ల కుమారస్వామి నామినేషన్

- మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు - సమస్యల పరిష్కారంతో ప్రజల్లో గుర్తింపు - అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల బరిలో కుమారస్వామి

**జమ్మికుంట: ఫిబ్రవరి 3, నీలగిరి వార్త**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 28వ వార్డులో జనసేన పార్టీ తరఫున మద్దర్ల కుమారస్వామి నామినేషన్ దాఖలు చేశారు. గత 30 ఏళ్లుగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు ప్రజలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉంది. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలతో పాటు, పేదలు, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన అనేక వ్యక్తిగత సమస్యల పరిష్కారంలో కుమారస్వామి చురుకుగా వ్యవహరించినట్లు స్థానికులు మన్ననలు పొందారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పని చేసిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. బీ–పారం సమర్పించిన అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ, “గత మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్యే ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామిని. ఎన్నికల్లో గెలిస్తే 28వ వార్డు అభివృద్ధే ఏకైక లక్ష్యంగా పనిచేస్తాను” అని స్పష్టం చేశారు. జనసేన పార్టీ విధానాలకు అనుగుణంగా పారదర్శక పాలన, ప్రజా సమస్యలపై తక్షణ స్పందనతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కుమారస్వామికి మద్దతు ప్రకటించారు.




# వేములవాడ మున్సిపల్ ఎన్నికల బరిలో 113 మంది అభ్యర్థులు

- 37 మంది అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు మున్సిపల్ ఎన్నికలలో 150 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా మంగళవారం నామినేషన్లు ఉపసంహరించుకున్న తర్వాత 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు

**వేములవాడ పురపాలక సంఘం**

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు**

1, రేగుల లత
2, ఏనుగు జ్యోతి
3, ఉల్లెందుల లక్ష్మి
4, మారం కుమార్
5, వాసాల లావణ్య
6, నీలం శేఖర్
7 సుంకపాక రాజు
8.కందుల క్రాంతి కుమార్ 9.రామతీర్థపు మాధవి
10.మొట్టల అనూష
11.వెంగల అనిత.
12.నిమ్మశెట్టి విజయ్
13, లింగంపల్లి మమత
14, నిమ్మ శెట్టి రాజు
15.గోస్కుల నరసయ్య
16 కొండ కనకయ్య
17,పబ్బ మహేష్
18, కొండ నరసయ్య
19, జంగిటి శ్రీనిధి
20, సందుల మహేశ్వరి
21, నరాల శేఖర్
22, లైసెట్టి లావణ్య
23,మోతుకు జమున
24, నామాల కమలాకర్
25, గూడూరి మధు
26, మామిండ్ల జమున
27, పెద్ది లలిత
28, పైడి స్వప్న



# విజేతలకు బహుమతులు అందించిన మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్ ఫిబ్రవరి 03 నీలగిరి వార్త**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఎడ్ల బండ్ల పోటీలో గెలుపొందిన విజేతలకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ బహుమతులు అందజేశారు.ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థుల జాబితాను విడుదల





- వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వేములవాడ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

**వేములవాడ పురపాలక సంఘం**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు**

1, సంగ హనుమవ్వ
2, లింగంపల్లి జ్యోతి
3, గుడిసె సంతోష
4, తోటరాజు
5, బొజ్జ భారతి
6, కాశ శ్రీనివాస్
7, అక్కనపల్లి నరేష్
8, సాగరం వెంకటస్వామి
9, నీలం మమత
10, సిరిగిరి సంగీత
11, సరిపల్లి అర్చన
12, రామతీర్థపు కృష్ణవేణి
13, మూడపల్లి నీలమ్మ
14, తూం మధు
15, పుల్కం రాజు
16, కూరగాయల శ్రీశైలం
17, అక్కి గణేష్
18, కొండ రాజశేఖర్
19, సురుగు లక్ష్మి
20, పెంట స్వరూన్
21, కోయల్ కార్ మస్తాన్
22, ఇప్ప పూల మమత
23, నామాల ఉమా
24, అన్నారం శ్రీనివాస్
25, కొక్కుల బాలకృష్ణ
26, సిద్రం శిరీష యాదవ్
27, బుట్టి లావణ్య
28, గోపన్నగారి మాధవి

# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి.. దీర్ఘకాలంపాటు ఆదాయం

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3**

పంట సాగులో జిల్లా మరింత ముందడుగు ఒకే రోజులో జిల్లావ్యాప్తంగా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో మెగా ప్లాంటేషన్ లో పాల్గొన్న ఇంచార్జి కలెక్టర్ ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్, ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, భవిష్యత్‌లో వచ్చే ఆదాయం, తదితర అంశాలపై వివరించారు.మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం 32 మంది రైతుల ద్వారా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. ఆయిల్ పామ్ పంట సాగు ఆవశ్యకతను, అధిక దిగుబడి, లాభాలను తెలుసుకుని ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులను ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ఇక్కడి రైతులు తీసుకున్న నిర్ణయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని, మీ అనుభవాలను పక్క గ్రామాల రైతులతో పంచుకుని ఆయిల్ పామ్ పంట సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తితో ముందుకు రావాలని, ఈ పంట అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి, ఆదాయం వస్తుందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు పీఏసీఎస్ లకు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఏఓలకు, ఏఈవోలకు లక్ష్యం కేటాయించామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాగం ఆద్వర్యంలో జిల్లా కేంద్రం, వివిధ ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగుతో లాభాలు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు వివరిస్తూ.. కరపత్రాలు సిద్ధం చేసి పంపిణీ చేయించామని, బోయినపల్లి మండలంలో ఇప్పటికే సాగు చేసిన రైతులతో సమావేశాల్లో మాట్లాడించి.. అవగాహన కల్పించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని



అశ్వారావుపేటకు మన జిల్లా నుంచి గత నెల 19వ తేదీన ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు సుమారు 50 మంది రైతులను పంపించామని, సందర్శన అనంతరం ఆ రైతులు సాగుపై సంతృప్తి వ్యక్తం చేయడం తోపాటు ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో గత సంవత్సరం జూలై నుంచి ఇప్పటి దాకా 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు ఆయిల్ పామ్ పంటను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కో టన్నుకు రూ.20,456 మద్దతు ధర ప్రస్తుతం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు తక్కువ ఉంటుందని తెలిపారు. పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, పర్యావరణ సమస్యలతో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వల్లంపట్ల గ్రామంలో 2022 సంవత్సరంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి పంటను సాగు చేస్తున్న తీరును ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతును అడిగి సాగు వివరాలను ఆరా తీశారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ ఫారూక్, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

# నేతకానీ కులదైవం శ్రీఅంగడే శ్వర శివాలయం క్యాలెండర్లుఆవిష్కరించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

**దండేపల్లి ఫిబ్రవరి-03 నీలగిరి వార్త**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు... ఖానాపూర్.ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఆధ్వర్యంలో శ్రీ అంగడేశ్వర శివాలయం. క్యాలెండర్లు మంగళవారం ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆలయం గురించి అడుగగా నాతకాని నాయకులు ఆలయ చరిత్రను నెమరు వేశారు శ్రీ అంగడిశ్వర శివాలయం వద్ద రెండు పురాతన రాతి(బండ )గుడులు కలవు అందులో ఒకటి శివాలయం మరోకటి నేతకాని కుల గురువు శ్రీ అంగడయ్య గురువు జీవాసమాదీ . నేతకాని కుల గురువు 400సం ల క్రితం ఇక్కడ జీవాసమాదీ కావడం జరిగింది. పాడుబడిన గుడులను 1988సం లో 26 గ్రామాలలోనీ నేతకాని కులస్తులందరూ కలిసి చందాలు చేసి రామడుగు నుండి విగ్రహాలు తీసుకురావడం జరిగింది అప్పుడు ఏర్పడిన కరువు వలన పునఃప్రతిష్ట ఆగిపోవడం జరిగింది విగ్రహాలు కొత్తమద్దిపడగా గ్రామం లో ఉంచడం జరిగింది 2007సం లో 26 గ్రామాలలోనీ నేతకాని కులస్తులందరూ కలిసి నేతకాని కుల గురువు శ్రీ సదాశివు గురువు ఆధ్యర్యంలో పునః ప్రతిష్ట చేసి ప్రతి సంవత్సరం శివరాత్రి కి వారం రోజులు పూజలు చేయడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతకానీ సంగం రాష్టనాయకులు. దూల్లే వెంకటేష్. కుక్కరికర్ల. రాజలింగం.అడ్వాకెట్ రాష్టనాయకులు. నేతకానీ సంగం జిల్లా నాయకులు. జెడ కృష్ణ.. బొడ్డు గంగన్న. డాక్టరెట్.అవార్డు.గ్రాయీ త. దుర్గం రాజేష్. మండల నాయకులు. జడ రాజేందర్. దుర్గం. లింగన్న ఖానాపూర్ మండల్ నాయకులు బండారి జనార్దన్. మండల్ నాయకులు.వివిధ గ్రామాల నుండి క్యాంప్ కార్యాలయం కు వచ్చిన నేతకానీ కుల నాయకులు



# యువ కెరటం డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

### టి.పి.సి సి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యం లో

**తొర్రూరు ఫిబ్రవరి 02 నీలగిరి వార్త**

తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో యువ కెరటం పాలకుర్తి ప్రజల ఆశాజ్యోతి డైనమిక్ లీడర్ యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అట్టహాసంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ప్రజల ఆశా కిరణం యశస్వినీ రెడ్డి పాలకుర్తి ప్రజల మన్ననలు పొంది రాజకీయంగా ఎంతో పరిణతి చెందిందని ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన కొనసాగిస్తున్నారని అందరి మనోభావాలను కాపాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తుందని గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ, ధనసరి. అనసూయ (సీతక్క) ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,సహకారంతో,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుందని,అన్నారు.



# డబ్బులకే బిఫామ్ లు

**నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 3**

బిజెపినేత బొల్గంనాగరాజు ఆరోపణ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు పాత్రికేయులతో మాట్లాడుతూ... బిజెపి నేతలు డబ్బులకు బీఫాములు అమ్ముకున్నారని ఆరోపించారు. తనకు బీఫామ్ ఇవ్వద్దని వివిధ పార్టీల నేతలు ఫోన్ చేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తెలపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సర్వేలన్నీ తనకే అనుకూలంగా ఉన్నప్పటికీ ఓటు బ్యాంకు లేని వ్యక్తికి బీఫామ్ ఇచ్చారని మండిపడ్డారు. అలాగే పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలిపారు.



# ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

### జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్

**నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 3**

మున్సిపల్ ఎన్నికలను నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల వ్యయాలపై పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ ఆదేశించారు.మంగళవారం ఆయన సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను సందర్శించి, ఎన్నికల అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, లెక్కల నిర్వహణ, రోజువారీ వ్యయ నివేదికల సమర్పణ విధానం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, వ్యయ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాల వినియోగం, ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు తదితర ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ సమన్వయంతో పనిచేసి అక్రమ ఖర్చులు, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలని తెలిపారు.అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారు సమయానికి ఖర్చుల వివరాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి పాల్గొన్నారు.



# బాగా చదవండి 2.2కోట్లు నగదు బహుమతి పొందండి

### - ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**మెట్ పల్లి నీలగిరి వార్త (ఫిబ్రవరి03)**

బాగా చదవండి 2.2కోట్లు నగదు బహుమతిని పొందండని కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు తలపెట్టిన మిషన్ పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతులు తెలంగాణ స్టేట్ మొట్టమొదటి స్థానాన్ని పొందిన వారికి 5లక్షలు నగదు,రెండవ స్థానాన్ని పొందిన వారికి 3లక్షల నగదు,ప్రతి జిల్లా టాపర్ కు 2లక్షల నగదు,ప్రతి నియోజకవర్గ టాపర్ కు 1లక్ష నగదు, 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి 10వేల నగదు బహుమతులను అందజేయడం గొప్ప విషయమన్నారు.దీంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, విద్యార్థులు పట్టుదలతో, శ్రద్ధతో చదవి ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.రాము,మెట్ పల్లి బ్రాంచ్ మేనేజర్ మునిందర్,జూనియర్ అకౌంటెంట్ రాధాకృష్ణ,డి ఓ.ముద్దం శరత్ గౌడ్, కోటగిరి అరుణ్ గౌడ్, ఆడెపు సురేష్,బ్రాంచ్ సిబ్బంది,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# చేవెళ్ల లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్కా వేణుగోపాల్

**శంషాబాద్. ఫిబ్రవరి 3 నీలగిరి వార్త**

చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని చేవెళ్ల నగర పంచాయతీకి జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ పిలుపునిచ్చారు . చేవెళ్ల నియోజకవర్గంలో నగర పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో చేవెళ్ల లోని 14 వ వార్డు సభ్యులు కే .దుర్గా ప్రసాద్ పోటీ చేస్తున్నారని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేయబడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు . భారతదేశాన్ని ప్రపంచ గురువుగా చేయాలని ఏకైక లక్ష్యంతో పని చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని క్షేత్రస్థాయి నుంచి బలపరచాల్సిన అవసరం ఉన్నదని బుక్క వేణుగోపాల్ సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణు గోపాల్ ను దుర్గాప్రసాద్ శాలువాతో సన్మానించారు.



# నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి!

### - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-03 నీలగిరి వార్త**

సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి నంబులాద్రి స్వామి రథోత్సవం, జాతర సందర్బంగా మంగళవారం సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వామి వారి కృపా కటాక్షాలతో పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దూసుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నంబులాద్రి ఆలయ కమిటీ చైర్మన్ అట్ల శ్రీనివాస్ యాదవ్, దేవునిపల్లి గ్రామ సర్పంచ్ అట్ల కుమారస్వామి, ఉప సర్పంచ్, వానరాసి వీరస్వామి, భూషణ వేణి రాజా గౌడ్ వార్డు మెంబర్ లు దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..





## కొవ్వూరులో బరాబర్ ప్రేమిస్తా సినిమా టీం సందడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : బరాబర్ ప్రేమిస్తా మూవీ టీమ్ కొవ్వూరు ఏబీఎన్ పీఆర్ఆర్ కళాశాలలో మంగళవారం సందడి చేశారు. సీరియల్ నటులు ప్రభాకర్ తనయుడు చంద్రహాస్ హీరోగా మేఘమా ముఖర్జీ హీరోయిన్ గా నటించిన బరాబర్ ప్రేమిస్తా ఈ నెల 6 వ తేదీన విడుదల కానున్నది బరాబర్ సినిమా ప్రమోషన్లో బాగంగా కొవ్వూరు వచ్చిన చిత్ర బృందం. ఈ సందర్భంగా హీరో చంద్రహాస్ హీరోయిన్ మేఘనా ముఖర్జీ కళాశాలలో విద్యార్థులతో కలిసి స్టెప్పులు వేశారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమా థియేటర్లో చూడాలని సినిమా టీం తెలిపారు సంపత్ రుద్ర దర్శకత్వంలో సి సి క్రియేషన్స్ బ్యానరు పై చిన్ని, చందు, ఎవిఆర్ నిర్మాతలుగా తెరకెక్కి ఈ నెల 6న రిలీజ్ అవుతున్న బరాబర్ ప్రేమిస్తా మూవీని విజయవంతం చేయాలని కోరారు. కొవ్వూరు కు చెందిన చిత్ర నిర్మాత చిన్ని మాట్లాడుతూ తమ సినిమా ప్రస్తుతం వస్తున్న సినిమాలకు బిన్నంగా, గొప్ప ప్రేమకథ గా తెరకెక్కించామన్నారు. త్వరలో విడుదల కానున్న తమ సినిమాను చూసి జయప్రదం చేయాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై రమేష్, కళాశాల పిజీ డైరెక్టర్ సిహెచ్ చలపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.





## రైతులకు భూహక్కుల భద్రత కల్పించడమే లక్ష్యం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దేచర్ల గ్రామంలో ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది రైతులకు కూటమి నాయకులు కలిసి 390 పట్టాదార పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు భూహక్కు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం . దుర్గారావు వీఆర్వోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ కొవ్వూరు నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్న బాలకృష్ణ జనసేన నాయకులు ఏఎంసి డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ పెరుగు శివ కంచుమర్తి బాల శంకర పంతులు బోడ బ్రహ్మయ్య పాల్గొన్నారు.



## అభివృద్ధి దశగా లో కూటమి ప్రభుత్వం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాష్ట్రం లో ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామం లో సీసీ.రోడ్ల అవసరతను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి గుర్తించి 31 లక్షల రూపాయల పనులను మంజూరు చేశారని టీడీపీ నాయకులు కైగాల శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామం లో 6 చోట్ల సీసీ రోడ్లకు ప్రతిపాదనలు, నిధులు మంజూరు కు ఎమ్మెల్యే కృషి చేశారని, గ్రామం లో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలతో దాదాపుగా గ్రామం లో రోడ్ల నిర్మాణం అవసరం పూర్తిగా తీరినట్లే నని, అభివృద్ధి జరిగినట్లేనని శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామం లో పనులు అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న తీరు కూటమి నాయకులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ కుటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజాసేవే ప్రధాన లక్ష్యం సయ్యద్ గౌస్ మోహిద్దిన్

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**



రాష్ట్రంలోని టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయడం కోసమే తప్ప, రాజకీయ ప్రత్యర్థులను అక్రమ అరెస్టుల ద్వారా ఇబ్బందులకు గురి చేయడం కోసం కాదని వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక కారణం చూపుతూ వైసీపీ నేతలను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇటువంటి చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ తరహా రాజకీయాలు మంచివి కావని అభిప్రాయపడ్డారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే భావన ప్రజల్లో కలగకూడదని సూచించారు.రాష్ట్ర ప్రజలు మంచి పాలన అందిస్తారనే నమ్మకంతోనే కూటమి పార్టీలకు అధికారాన్ని అప్పగించారని తెలిపారు. అయితే చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా, వైసీపీ నేతలపై కేసులు, అరెస్టులు, ఇళ్లపై దాడులు వంటి అంశాలకే ప్రాధాన్యం ఇస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రజలకు మేలు చేసే పాలన అందిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, లేకపోతే ప్రజలు తగిన సమయంలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.

# సిడీపీవో కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు 2026-27 కెంద్ర బడ్జెట్ లో ఐసిడిఎస్ కు నిధులు కేటాయించక పోవడం పట్లఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి సూపర్వైజర్ ఆర్.విజయలక్ష్మి వినతి పత్రం అందించారు. అంగన్వాడీకు వేతనాలు పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ చట్టం అమలుచేయాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యాంబ మాట్లాడుతూ 2026-27 కేంద్ర బడ్జెట్లో 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ తో సహా దాదాపు ఒక కోటి మంది దుస్థితి, హక్కులపై మాట్లాడక పోవడం అన్యాయం అన్నారు. కేటాయింపు లలో ఎటువంటి పెరుగుదల అలేదని, అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు నిధులు, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు నెలకు కేవలం 2,700 రూపాయలు, అంగన్వాడీ సహాయకులకు నెలకు 1, 350 రూపాయలు వేతనంగా చెల్లిస్తోందని, వేతనం లో ఎటువంటి పెరుగుదల లేదన్నారు. కేంద్రాల నిర్వహణ మెరుగుపరిచేవిదంగాబడ్జెట్ పెంచాలని, అంగన్వాడీలు వేతనాలు పెంచాలని అఖిలభారత కమిటీ ఫిబ్రవరి 3న



దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు లో బాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి. శ్రీదేవి, ఎం. శాంత కుమారి, బి.గౌతమి, డి.అమరావతి, సి.హెచ్.భవాని, సిహెచ్ బ్రహ్మమ్మ, బి.వసంత వర్కర్స్ & హెల్పర్స్ పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వురు నీలిగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : రాబోయే పుష్కరాలకు తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉండటంతో పర్యాటక అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తెలిపారు.మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన పర్యాటక శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రతిపాదిత పనులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు, పర్యాటకులకు ఉపయోగపడే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. విజ్జేశ్వరం నుంచి తాడిపూడి వరకు కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతం విస్తృతంగా ఉందని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేయడానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పనులకు సంబంధించి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సహకారంతో అవసరమైన నిధులు మంజూరుచేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
కుమారదేవం అరికిరేవుల మధ్య గోదావరిలో ఉన్న లంక ప్రాంతంలో కూడా పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ఆర్డీవో స్థాయిలో ప్రాథమిక ప్రతిపాదన సిద్ధం చేశామని, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి డీపీఆర్ సిఫారసు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణకు



సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో జిల్లాలోని సహజ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, పర్యాటక రంగాన్ని ఆదాయ వనరుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ్యులు సూచించిన మేరకు ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేసే అంశంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే రాజమండ్రి తరహాలో వచ్చే పుష్కరాల సమయానికి కొవ్వూరు వైపు కూడా ఘాట్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రావడంపై ప్రత్యేక దృష్టి సారించవలసి ఉందని తెలిపారు.
ఈ సమావేశంలో పర్యాటక శాఖ ఆర్‌డీఎన్ వివిఎస్ మూర్తి, జిల్లా పర్యాటక అధికారి పి. వెంకటాచలం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నెహ్రూ బజార్ షిర్డీ సాయి బాబా మందిరంలో చంద్రమౌళీశ్వర స్వామి మహా కుంభాభిషేకం వైభవంగా నిర్వహణ

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్లో వెలిసిన శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం ప్రాంగణంలో ఉన్న చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ట జరిగి పన్నెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా సాగింది.ఈ సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడంతో పాటు గోపుర కలశానికి మహా కుంభాభిషేకం చేశారు. అనంతరం మహాపూర్ణాహుతి కార్యక్రమం భక్తులను ఆకట్టుకునేలా శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.తదుపరి అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని మైలటూరి రవి, రంగానంద శర్మల బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేసి వినియోగం జరిపారు.కార్యక్రమాన్ని మందిరం కార్యదర్శి గోపాలుని హరిహర రావు, కార్యక్రమం నిర్వాహకురాలు వై. ధనలక్ష్మి చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి పద్మావతి, బీజేపీ నియోజకవర్గ నాయకులు పీవీ కృష్ణా రావు, జిల్లా బీజేపీ నాయకులు శిరసనగండ్ల శ్రీనివాస్, కాలం రాజు రామకృష్ణ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం తదితర ప్రముఖులు పాల్గొన్నారు.సాయంత్రం శివ పార్వతుల స్వామి విగ్రహాలను మేళతాళాలు, శివ నామ స్మరణల నడుమ పట్టణ మాడ వీధులలో వైభవంగా నాగరోత్సవంగా ఊరేగించారు. ఈ ఊరేగింపు భక్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగగోపి, జాయింట్ సెక్రటరీ చల్లా పవన్, కోశాధికారి పి.ఎల్.ఎన్.వి.













నాగరాజు, కమిటీ సభ్యులు తదితరులు విశేషంగా కృషి చేశారు. మొత్తం కార్యక్రమాన్ని మందిరం మేనేజర్ సతీష్ నాయుడు పర్యవేక్షించారు.

## నెహ్రూ బజార్ షిర్డీ సాయి బాబా మందిరానికి యక్కలి నారాయణ ధర్మపత్ని రంగలక్ష్మి ₹23 లక్షల భూరి విరాళం

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్లో వెలిసిన శ్రీ షిర్డీ సాయి బాబా మందిరంలో నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపం అభివృద్ధి కోసం యక్కలి నారాయణ ధర్మపత్ని శ్రీమతి రంగలక్ష్మి ₹23 లక్షల భూరి విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో దోహదపడుతుందని మందిరం కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీమతి రంగలక్ష్మి గతంలో కూడా శ్రీ షిర్డీ సాయి బాబా మందిరానికి విశేష సేవలు అందించారు. సాయినాథుని కోసం ఆరు కిలోల వెండితో వెండి గొడుగును తయారు చేసి దానం చేయడం ద్వారా భక్తుల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. వారి భక్తి, సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని భక్తులు కొనియాడుతున్నారు. భూరి విరాళం సమర్పించిన సందర్భంగా మందిరం కమిటీ సభ్యులు శ్రీమతి రంగలక్ష్మి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందిరం కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరిహర రావు, కోశాధికారి మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని వారి సేవలను ప్రశంసించారు.ఆలయ అభివృ ద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసర మని, ఇటువంటి విరాళాల వల్ల నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని కమిటీ ప్రతినిధులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపం పూర్తయితే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.శ్రీ షిర్డీ సాయి బాబా ఆశీస్సులతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని, భక్తులందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. శ్రీమతి రంగలక్ష్మి సేవాభావం మరెందరికో ప్రేరణగా నిలవాలని వారు అభిప్రాయపడ్డారు.





# జనసేనపై అనవసర విమర్శలు మానుకోవాలి: సయ్యద్ సాదిక్

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

మార్కాపురం జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ, ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు జనసేన నాయకులపై ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలను ఆయన అసమ్మతి వ్యక్తం చేశారు.సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం ముఖ్యమన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు సంబంధించిన అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళం ఏర్పడుతుందని, ఇటువంటి తప్పుడు ప్రచారం తగదన్నారు.జనసేన పార్టీపై మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. గతంలోనూ ఇటువంటి వ్యాఖ్యలు వచ్చిన సందర్భాల్లో పద్ధతి కాదని చెప్పామని గుర్తు చేశారు. రాజకీయంగా మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, మహిళల సంక్షేమంపై చేసిన వ్యాఖ్యలను గమనించాలని అన్నారు. విమర్శలు చేయాలంటే పాలనాపరమైన అంశాలపై దృష్టి సారించాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై



ప్రజలు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే వ్యక్తం చేశారని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిన విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో జనసేన నాయకులు బి. కొండల్ ప్రజాపతి, డి. కాశిం, దుమ్మని చందు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా రెండోసారి యక్కలి కాశీ విశ్వనాధం నియామకం

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**



మార్కాపురం పట్టణంలో పశ్చిమ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా యక్కలి కాశీ విశ్వనాధం ని రెండోసారి నియమిస్తూ సంబంధిత శాఖ నేడు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ఆలయ భక్తులు, స్థానిక ప్రజలు, రాజకీయ నాయకుల మధ్య హర్షాతిరేకాలను కలిగించింది.ఇంతకు ముందు చైర్మన్‌గా తన పదవీ కాలంలో ఆలయ నిర్వహణ, భక్తులకు సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల అమలులో యక్కలి కాశీ విశ్వనాధం విశేషంగా కృషి చేసిన నేపథ్యంలో మరోసారి ఆయనకు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఆలయ సంప్రదాయాలు, ఆచారాలు కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టిన విధానానికి గుర్తింపుగానే ఈ నియామకం జరిగినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి, పార్టీ నాయకులకు, దేవస్థానం పెద్దలకు యక్కలి కాశీ విశ్వనాధం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని వృథా చేయకుండా ఆలయ అభివృద్ధికి శాయుశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల అభివృద్ధి, దాతల సహకారంతో నూతన పనులు చేపట్టడం, ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో దేవస్థానం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు అందరి సహకారం అవసరమని ఆయన కోరారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ భక్తులు యక్కలి కాశీ విశ్వనాధం ని అభినందిస్తూ, ఆయన నాయకత్వంలో దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## సామాజిక సేవలకు గుర్తింపుగా డా. షేక్ మహబూబ్ వలికి మరో కీలక బాధ్యత

**నీలగిరి వార్త: మార్కాపురం జిల్లా**



ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా కొనసాగుతున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలికి మరో కీలక బాధ్యత లభించింది. స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనను నియమిస్తూ సంస్థ సమస్త సభ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.ఇంతకు ముందు ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా సేవలందించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి,యోగ్దానం సహారాసమితి ఆఫ్ ఇండియా, కరప్షన్ ఫ్రీ ఇండియా,సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ సంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్నారు.స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ షేక్ మహబూబ్ వలి నాల్గవసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి పేద, బలహీన వర్గాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగనున్నట్లు ఆయన తెలిపారు.సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన వంటి అంశాల్లో డాక్టర్ షేక్ మహబూబ్ వలి సేవలు ఆదర్శనీయమని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ నెల 5 గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి పర్యటన విజయవంతం చెయ్యండి ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ

- మంత్రి చేతులు మీదుగా విద్యుత్ సబ్ స్టేషన్ లు ప్రారంభోత్సవాలు..

**కపిలేశ్వరపురం జనవరి**

**నీలగిరి వార్త:**



తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం విద్యుత్ శాఖా మంత్రి మండపేట పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కోరారు. మండపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కారానికి పలు చోట్ల సబ్ స్టేషన్ లు ప్రారంభించటానికి ఈ నెల 5 గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్ మండపేట విచ్చేస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మండపేట పట్టణంలో వాటర్ వర్క్స్ వద్ద 11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేస్తారన్నారు. అనంతరం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు టేకి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ళ కోరారు.

# ఐ పంగిడి హైస్కూల్లో డ్రగ్స్ పై అవగాహన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో లో మంగళవారం మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు హెచ్ఎం మంగిన శ్రీ రామారావు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొవ్వూరు రూరల్ ఎస్సై శ్రీహరి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్ధాలను వివరించారు డ్రగ్స్ లో గంజాయి స్టైరైడ్స్ బ్రౌన్ షుగర్ వంటి అత్యంత ప్రమాదకమైన మత్తు పదార్ధాలు బ్రెయిలో పని చేసి మెదడును తీవ్రంగా దెబ్బ తింటుందని విద్యార్థులు వీటికి దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారుఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే డ్రగ్స్ కు బానిసలై చనిపోతున్న చిన్ని నాటికను విద్యార్థులు ప్రదర్శించారు ఈ కార్యక్రమం లో ఎస్ ఎం సి చైర్మన్ కారంకి వెంకటలక్ష్మి ఉపాధ్యాయలు వీపీపీ శాస్త్రి పీవీ రవి కుమార్ జె కళావతి లతో పాటు రూరల్ ఏఎస్ఐనాగభూషణం హెడ్ కాన్స్టేబుల్ బాబురావు కాన్స్టేబుల్స్ రాంబాబు పద్మావతి తదితరులు పాల్గున్నారు.




# పంట కాలువ మరమ్మత్తులు చేయడం లో విభేదాలు

**అల్లవరం ఫిబ్రవరి 3 నీలగిరి వార్త:**

కొందరి చెట్లు తొలగించి,కొందరి చెట్లు తొలగించడం లేదని మండి పడ్డ రైతుల,గ్రామస్తులు.అల్లవరం మండలం గోడిలంక గ్రామం నుండి మొగల్లమూరు తూర్పులంక గ్రామాలు కలుపుకుని వెళ్లే పంట కాలువ పక్కన ఉన్న కొందరి చెట్లు తొలగించి కొందరివి తొలగించడం లేదని ,తొలగించలేని చెట్లు తొలగించాలని లేని పక్షంలో పంట కాలువ మరమ్మతు పనులు నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.రాజకీయం అండ దండలు ఉన్న వారికి కొబ్బరి చెట్లు మినహాయించి పంట కాలువను మరమ్మతులు చేస్తున్నారు.రాజకీయ పలుకుబడి లేని కులాల వారికి కొబ్బరి చెట్లు తొలగించి పంట కాలువ మరమ్మత్తులు చేశారని రైతులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి కొబ్బరి చెట్లు అందరివీ తొలగించి పంట కాలువ మరమ్మతులు చేయాలని లేని చో ,కొబ్బరి చెట్లు తొలగించిన రైతులకు నష్ట పరిహార ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



## అంబంటి రాంబాబు అరెస్టుపై కాపు నేతలు నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కాపులంతా ఐక్యతగా ఉండి, టీడీపీ ప్రభుత్వం కాపులపై చేస్తున్న దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని కాపు జెఏసి మెంబర్, పేద్దెవం ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పిలుపు నిచ్చారు. తోట రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ఆ నాటి రంగ హత్య, మొన్న ముద్రగడ కుటుంభం పై దాడి, నిన్నటి అంబటి పై దాడి వరుస గా రాష్ట్రం లో రెండు సామాజిక వర్గాల మధ్య ఎప్పుడూ రాజకీయ వైరుధ్యం నడుస్తూనే, దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి అంబటి పై దాడి ని ఖండిస్తున్నామని అన్నారు. కాపులంతా ఏక దాటి పై ఉండి, మరో కాపు ఉద్యమానికి సన్నద్ధం కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం కాపులను టార్గెట్ చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని ముద్రగడకు కాపులందరూ ఏ రకంగా సంఘీభావం తెలిపారు మళ్ళీ అటువంటి ఐక్యత చెప్పవలసిన సమయం ఏర్పడిందని అంబటి రాంబాబు క్షమాపణ చెప్పిన కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాపు నాయకుడిగా పెద్దన్న పాత్ర పోషించి దీనిపై స్పందించాలని కోరారు. ఇలా కొనసాగితే మరో కాపు ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైకాపా లోని వివిధ పదవుల్లో ఉన్న కాపు ప్రతినిధులు కాపు నాయకులు గ్రామస్తులుపాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న వైసిపి నేత బూదురు జక్కయ్య

- అనాథ ఆశ్రమానికి 20,000 రూ ఆర్థికసాయం

**మంత్రాలయం, ఫిబ్రవరి 3 నీలగిరి వార్త**

మంత్రాలయం :సమాజంలో ఉన్న అనాథలకు సాయం చేస్తే ఆభగవంతునికి సేవ చేసినట్టే అని బూదురు గ్రామ వైసిపి నేత జక్కయ్య అన్నారు. మంగళవారం బూదురు ఆయన స్వగృహంలో ఎమ్మిగనూరులో ఉన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అనాథ ఆశ్రమానికి 20,000 రూ ఆర్థికసాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు సాయంచేస్తే ఆ భగవంతుడు మన కుటుంబాలకు మేలులు చేస్తాడన్నారు. రాబోయే కాలంలో తన శక్తి మేరకు సహాయం చేస్తానని అన్నారు.ఇలాంటి సేవ చేసే వారిని ప్రోత్సహించాలన్నారు. ఎమ్మిగనూరులోని పూలే అంబేద్కర్ సొసైటీ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, సొసైటీ అధ్యక్షురాలు ప్రతిభా భారతి,సాతర్ల ప్రసాద్ కదిరి కోట సుందరాజు సామేల్,లకు ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జక్కయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వాలు మారిన ఈ రోడ్లు పరిస్థితిమాత్రం మారడం లేదు సిపిఎం

**నర్సాపురం ఫిబ్రవరి 3:నీలగిరి వార్త:**

నవరసపురం– ఏనుగువానిలంక ఆర్ అండ్ బి రోడ్డు పునర్నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు రోడ్డుపై నిరసన తెలిపి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు పనుల ప్రారంభించి మధ్యలోనే ఆపేశారని అన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు స్థానిక ప్రజలు ఎన్నిసార్లు ఆందోళనలు చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూడా నిరసన తెలుపారని గుర్తు చేశారు. అయితే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 మాసాలు గడిచిన ఈ రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. ప్రభుత్వాలు మారిన ఈ రోడ్లు పరిస్థితి మాత్రం మారడం లేదని అన్నారు. ప్రతిరోజు వందలాది వాహనాలు పయనించే ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నరసాపురం,యలమంచిలి మండలాలను కలిపే ప్రధాన రహదారి నిర్మాణం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. ప్రభుత్వ అధికారులు రోడ్డు నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు,పొగాకు నారాయణరావు, కోడి లక్ష్మణరావు, నోముల కొండ, మామిడి తవిటి నాయుడు, జి. వెంకటరమణ (రాజు)తదితరులు పాల్గొన్నారు.

